1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

శుక్రవారం | మార్చి 28, 2025 | www.navatelangana.com

ఫోటోగ్రాఫర్లను ఆదుకుంటాం

నవ తెలంగాణ -మిడ్జిల్

ఆపదలో ఉన్న ఫోటోగ్రాఫర్లను ఫోటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ఆదుకుంటామని ఫోటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షులు మహేష్ అన్నారు. గురువారం మండలంలోని బోయినపల్లి గ్రామా నికి చెందిన ఫోటోగ్రాఫర్ సురేష్‌కు అనారోగ్యానికి గురైయ్యాడు. విషయం తెలుసుకున్న ఫోటోగ్రాఫర్ల సంఘంనాయకులు మండల కేంద్రంలోని ఆయన ఇంటికి వెళ్లి ఫోటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో రూ. 10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఫోటోగ్రాఫర్లు సంఘం మండలప్రధాన కార్యదర్శి బాలు , బి శ్రీనువాసు,పరుశురాం, కృష్ణ గౌడ్,మాసుమ్ బాబా,పి.సురేష్ నాగరాజ్, ప్రవీణ్, మహేష్, శ్రీశైలం, సందీప్ తదితరులు పాల్గొన్నారు .

నేడు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-బాలానగర్

జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాలనుసారం శుక్రవారం బాలానగర్ మండల కేంద్రంలో 37 గ్రామపంచాయతీల గాను బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం బాలానగర్ మండల కేంద్రంలో నిర్వహించనున్నట్టు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి పూట శంకర్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య కార్యకర్తలందరూ హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు. స్థలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని గృహంలో జరుగుతుందని అధ్యక్షుడు ఒక ప్రకటనలో తెలిపారు

కార్పొరేట్ వర్గాలకు కాసులు.. కార్మిక వర్గానికి కన్నీళ్లా?.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్

దళారి గుత్త పెట్టుబడిదారులకు కార్పొరేట్ వర్గాలకు కాసులు కురిపిస్తూ కోట్లాది అసంఘటిత రంగం కార్మిక వర్గానికి కన్నీళ్లే మోడీ పాలన విధానమని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.బాలకిషన్ ప్రశ్నించారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం పి.సురేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో బి.బాలకిషన్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ పది సంవత్సరాల పాలనలో కార్మిక వర్గ సంక్షేమం దివాలా తీసిందని ఆరోపించారు.అనేక పోరాటాలు చేసి సాధించుకున్న పటిష్టమైన కార్మిక చట్టాలను సవరణలు చేస్తూ కార్పొరేట్ ప్రైవేట్ యాజ మాన్యాలకు అనుకూలంగామారుస్తూ 44 కార్మిక హక్కులను నాలుగు కోడ్‌లుగా తీసుకొచ్చారని దీని ఫలితంగా కార్మిక వర్గ ఉనికే ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ సంఘాన్ని అన్ని రంగాల్లో విస్తరింపజేసి కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమ కార్యాచరణ ప్రకటించి ఐక్య పోరాటాలు నడపాలని అన్నారు.సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి పి. సురేష్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కోటకదిర నరసింహ, భాగ్య, కృష్ణ యాదవ్, అమర జ్యోతి, శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, చాంద్ భాషా శంకర్ చెన్నయ్య,దేవానంద్,మొగులన్న, రంగన్న, యాదయ్య అంజి తదితరులు పాల్గొన్నారు.

శబ్ద కాలుష్యాన్ని తగ్గించేందుకు ట్రాఫిక్ శాఖ చర్యలు

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్

జిల్లా ఎస్పీ డి. జానకి, ఆదేశాల మేరకు,గురువారం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ భగవంత్ రెడ్డి ద్విచక్ర వాహన మెకానిక్స్‌కు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ మెకానిక్స్ కి సూచనలు జారీ చేశారు. శబ్ద కాలుష్య నియంత్రణ - అనుమ తించని మార్పులు చేసిన సైలె న్సర్లను ఉపయోగించడం వల్ల తీవ్రంగా శబ్ద కాలుష్యం పెరుగు తుందన్నారు. దీన్ని అరికట్టేందుకు మెకానిక్స్‌కు వాహనాలను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి యజమానులకు సూచనలు చేయాలని తెలిపారు..ఓవర్ స్పీడ్, ర్యాష్ డ్రైవింగ్ నియంత్రణ లేకుండా యువత ఎక్కువగా అధిక శబ్దం చేసే సైలెన్సర్లు అమర్చడం చేయరాదన్నారు.

ప్రభుత్వ పథకాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

- పీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పసుల శివ



నవ తెలంగాణ -మిడ్జిల్

నిరుద్యోగుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న యువ వికాస్ పథకాన్ని యువకులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని జడ్చర్ల అసెంబ్లీ పీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పసుల శివ చెప్పారు. గురువారం నవ తెలంగాణతో మాట్లాడుతూ గతంలో ఉన్న ప్రభుత్వాలు నిరుద్యోగులను పట్టించుకోలేదని యువ నాయకుడు తెలంగాణ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువకులే కష్టపడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరుద్యో గులకు ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం యువ వికాస్ పథకానికి శ్రీకారం చుట్టిం ద న్నారు. ఏప్రిల్ 4 వరకు ఆన్‌లైన్ సెంటర్ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని యువకులకు సూచించారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్‌డెస్క్



రాజాపూర్ మండలం కుత్నెపల్లి గ్రామ పంచాయతీలో పులి బసమ్మ(70) అనారోగ్యంతో మరణి ంచారు. మృతికి బీఆర్ఎస్ యువనేత శ్రీచించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఐదువేలు ఆర్థిక సహాయన్ని యువ సేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సేవ్యానాయక్, మాజీ ఉపసర్పంచ్ కాశన్న, మాజీ వార్డు సభ్యులు శేఖర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రమేష్, మాజీ వార్డు సభ్యుడు సుధాకర్, గోవింద్ గ్రామస్తులు బంధ్యానాయక్ ,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థులకు సహకార క్లబ్ ఏర్పాటు

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా ఎంపీఎస్ డిగ్రీ విద్యార్థుల సహకార క్లబ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా సహకార అధికారి శంకర్ చారి తెలిపారు. గురువారం అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 లో భాగంగా సహకార సంఘాల పై విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు తొలిసారిగా ఎంపీఎస్. కళాశాలలో విద్యార్థులచే సహకార క్లబ్ ను ఏర్పాటు చేశామని తెలిపారు.రాష్ట్ర సహకార కమిషనర్ ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ఎంపీఎస్ డిగ్రీ కాలేజ్ క్లబ్ ప్రారంభ కార్యక్రమం విద్యార్థులకు సహకార సంఘాల ప్రాముఖ్యత గూర్చి వివరించారు. సహకార సంఘాలు వివిధ రకాల కుల వృత్తులను బలోపేతం చేస్తూ వారి స్వయం సమృద్ధి సాధించడం లో ముందు వరుసలో నిలిచినట్లు ఆయన వెల్లడించారు. సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్ విద్యార్థులతో సహకార గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి..ప్రోగ్రాం అధికారి ,నర్సింహులు సహకార అధికారులు వీరభద్రయ, దివ్యనాగరాజు పాల్గొన్నారు.

బాలానగర్ సంత వేలం పాట

నవతెలంగాణ -బాలనగర్



బాలానగర్లో జరిగే వారాం తపు సంత వేలం గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీ ఓ అధ్యక్షతన జరిగింది.ఈ సంత వేలం ఎనిమిది లక్షల 46 వేల రూపా యలకు కారూరు స్వప్న. రాజు వేలంపాటంలో దక్కించు కున్నారు. రెండవ వేలంలో జగదీష్ మూడవ పాటలో శేఖర్ దాదాపు 8 మంది ఈ సంత వేలంలో పాల్గొన్నారు. 2025- 26 సంవత్సరానికి ఈ వేలంపాట జరుగుతుందని తెలిపారు.మండల విస్తీర్ణ అధికారి విజయ కుమారి.స్పెషల్ అధికారి రఘురాం. గ్రామ కార్యదర్శి జగన్ నాయక్. ఎండి అత్తర్ సమక్షంలో నిర్వహించారు.శనివారం వరకు నాలుగు లక్షల రూపాయలు గ్రామపంచాయతీకి స్వప్న చెల్లించకపోవడంతో రెండవ వ్యక్తికి ఛాన్స్ ఉంటుందని వారు తెలిపారు. రెండవ వ్యక్తి కూడా డబ్బులు కట్టని పక్షంలో మూడవ వ్యక్తికి అవకాశం కల్పిస్తామని తెలిపారు. ప్రస్తుతం శనివారం 4 లక్షల రూపాయలు గ్రామపంచాయతీకి చెల్లించాలని తెలిపారు. ప్రతి దుకాణానికి రుసుము చిట్టి ఇవ్వాల్సిందిగా సూచించారు.

పగలు సెగ.. రాత్రి ఉక్కపోత

- పాలమూరు ఉక్కిరిబిక్కిరి
- 41 డిగ్రీలకు పెరిగిన ఉష్ణోగ్రతలు
- తల్లడిల్లుతున్న గ్రామాలు
- ఎండలోనే ఉపాధి కార్మికులు..
- పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలు
- ఎండిపోతున్న పంటలు



ఈ ఏడాది వర్షాలు ఎంత తీవ్రంగా పడ్డాయో చలి జిల్లా ప్రజలను వణికించింది.ఇప్పుడు వేసవిలో ఎండలు సైతం ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి.ఉమ్మడి జిల్లాలో 41 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు చేరుకోగా రాత్రిపూట సైతం ఉక్కపోత తో కంటిమీద కునుకు లేకుండా పోయింది. అరు బయటకు వస్తే.. దోమల బెడద, ఇంట్లో ఉక్కపోత నిద్రలేని రాత్రులతో జిల్లా ప్రజలు తల్లడి ల్లుతున్నారు. ఇక ఉపాధి కార్మికులు ఉష్ణోగ్రతలు పెరగడంలో వడదెబ్బకు గురౌతున్నారు. పెరిగి పోతున్న ఉష్ణోగ్రతలు ఒక వైపు ఎండిపోతున్న పంటలు మరో వైపు జిల్లా రైతాంగానికి తీరని నష్టం కల్గిస్తోంది.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఈ ఏడాది ఉష్ణోగ్రతలు అత్యధికంగా ఉంటాయని అధికారులు చెబుతున్నారు. మారు తున్న వాతావరణం,పెరిగిపోతున్న వాయ కాలుష్యం ప్లాస్టిక్ వినియోగం వల్ల మార్చి మధ్యస్థంలోనే 41 డిగ్రీలకు చేరింది. ఎండలు తీవ్రంగా ఏప్రిల్,మే నెలలను తలచుకుంటేనే బయ మేస్తోంది.నారాయణపేట 41.6 డిగ్రీలు, వనపర్తిలో 41 డిగ్రీలు, గద్వాలలో 40 డిగ్రీలు నాగర్‌కర్నూల్‌లో 41.2 డిగ్రీలు, మహబూబ్‌నగర్ జిల్లాలో 40.12 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోద య్యాయి. మార్చి ప్రారంభంలోనే ఎండల తీవ్రతకు





పంట పొలాలు ఎండి పోయాయి. భూగర్భ జలాలు 6 మీటర్లకు పడి పోయాయి. గత ఏడాది ఇదే నెలలో 2 మీటర్ల మేరకు భూగర్భ జలాలు ఉండేవి. ఈ ఏడాది నాలుగు మీటర్లు అధికంగా పడి పోయాయి.భూమి నిప్పుల కొలిమిలా మారింది.

వ్యవసాయ పనులకు సెగ

జిల్లాలో రబీ పనులు జరుగుతున్నాయి. ముఖ్యంగా వేరుశనగ, మిర్చి పంటలు కోత దశలో ఉన్నాయి. వరి పంటలు సైతం కలుపు తీసే దశలో ఉండి కూలీల అవసరం ఉంది.అయితే ఎండల తీవ్రత వల్ల కూలీలు పనులకు రావాలంటేనే వెనకాడుతున్నారు. ఎండల తీవ్రతకు కూలీలు వడ దెబ్బకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే అతివీరేచనాలతో ఆసుపత్రికి చేరుతున్న వారి సంఖ్య పెరిగిపోతుంది. ఇక ఉపాధి కూలీలు కష్టాలు వర్ణనాతీతం.పని ప్రదేశంలో ఎటువంటి నీడను కల్పంచడం లేదు. ప్రాథమిక చికిత్స కిట్లు సైతం అందు బాటులో ఉంచడం లేదు. తాగు నీటి ఏర్పాటుతో పాటు పని ప్రదేశంలో వేసవి ని తట్టుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని పలు పార్టీలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

చల్లటి ప్రదేశాల వైపు పరుగులు

ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల ప్రజలు మధ్యాహ్నం ఇంట్లో ఉండలేక చల్లటి ప్రదేశాల వైపు పరుగులు తీసుతున్నారు. చల్లటి పాణీయాలను సేవిస్తున్నారు. తాటి సుంజలు, కొబ్బరిబొండాలుతో పాటు చల్లటి కూల్‌డ్రింక్స్ తాగి సేద తీరుతున్నారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా విద్యుత్ కోతలు ఉండటంతో వేసవి తీవ్రత మరింత పెరుగుతోంది. విద్యుత్ కోతలు లేకుండా చూడాలని గృహ వాసులు కోరుతున్నారు.

ఘనంగా ప్రపంచ రంగస్థల దినోత్సవం



నవతెలంగాణ -జడ్చర్ల

రంగస్థలదినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీకృష్ణ కళామండలి అధ్యక్షులు గోరంట్ల మల్లేష్ ఆధ్వర్యంలోజడ్చర్ల మండల పరిధిలోని బూర్గుపల్లి గ్రామంలోని శివాంజనేయ దేవాలయంలో,సీనియర్ కళాకారులు మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, కావలి శంకరయ్య, బైకని రాములు, పంతులు రఘు రాములు, చిన్న కృష్ణయ్య,కల లకోటి గురువయ్య, శ్రీకృష్ణ కళామండలి అధ్యక్షులు గోరంట్ల మల్లేష్, గొడుగు శంకరయ్య, కలకోటి వెంకటేష్ లను శ్రీకృష్ణ కళామండలి సభ్యులు శాలువాలు కప్పిఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ విభిన్నఅభిరుచులుగలప్రజానీకాన్ని ఒక చోట చేర్చి ఆనందింపచేయగల సత్తాఒక్క నాటక రంగానికే ఉందన్నారు.మధ్యయుగాల నుండి నేటి ఆధునిక కాలం వరకు ప్రాచీన కళ లు చెక్కుచెదరకుండా మానవ జీవితాన్ని ఎంతగానో ప్రభావితం చేస్తున్నాయని అన్నారు.శాస్త్ర,సాంకేతిక రంగాలు అభివృద్ధి చెందని కాలంలోనే గ్రామీణ ప్రాంతాలలో కళాకారులు వీధి నాటక ప్రదర్శన ద్వారా, ప్రజలలో క్రమశిక్షణ, భక్తి భావం పెంచడం తోపాటు, సంస్కృతి సంప్రదాయ, కుటుంబ విలువల ప్రాముఖ్యతను చాటి చెప్పారని తెలిపారు. ప్రాచీన కలలను కాపాడుతూ భావితరాలకు కానుకగా అందిస్తున్న గ్రామీణ కళాకారులను రాష్ట్ర ప్రభుత్వంగుర్తించి,ప్రోత్సహించాలని కోరారు.బూర్గుపల్లి కృష్ణ యాదవ్, కలకోటి రామస్వామి, నారాయణ, రామస్వామి మేస్త్రి,గోరంట్ల రాంకొండ, బైకని రాంకొండ,పరమేష్ నాగయ్య, సత్యయ్య,బైకని మల్లేష్,కొండల్యాదవ్,రాంచంద్రయ్య,దుర్గయ్య,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణపై అవగాహన

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్



రాజాపూర్ మండలంలో కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రీయ ఆవిష్కార్ సప్తహ అవగాహన గూర్చి విద్యార్థులతో ఉపాధ్యాయులు కలిసి ర్యాలీని చేశారు. పాఠశాలలో ఉదయం నీటి సంరక్షణ, మొక్కలు నాడుతాంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గౌరవ మండల విద్యాధికారి సుధాకర్ అనిశెట్టి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ఇతర ఉపాధ్యాయులు కలిసి నాటారు. వాటి సంరక్షణ బాధ్యత విద్యార్థులకు, ఇంచార్జీ ఉపాధ్యాయులకు కేటాయించారు. వర్షం ద్వారా లభించిన నీరును నిలువ చేసుకోవడం.పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం. పాఠశాలలో తాగునీరు కొరకు ఏర్పాటు చేసిన కొళాయి లీకేజీలు ఉంటే మరమ్మతులు చేసుకోవడం.తక్కువ నీరును వాడటం నీటి వృధాను అరికట్టడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాష్ రావు,హనుమప్ప ,సంజీవ్ రెడ్డి,సరళ ,శ్రీనివాసులు ,శ్యామ్ సుందర్,తిరుపతమ్మ ,ఎల్లయ్య,దివాకర్ రాజ్, మోజస్,పద్మావతి,రాధా,రమాదేవి, వెంకటేశ్వరశెట్టి, సరోజ ,అరుంధతి ,వెంకటమ్మ సతీష్ ,యాదయ్య తదితరులు ఉన్నారు.

అప్పుల పాలైన సర్పంచులని అరెస్టు చేయడం సిగ్గుచేటు

- రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రాణీల్ చందర్



నవతెలంగాణ -జడ్చర్ల

అప్పు సొప్పు చేసి ఊరిని బాగు చేసిన సర్పంచులకు బిల్లులు ఇవ్వకుండా అడుగడునా ప్రతి రోజు అరెస్టులు చేసి అవమానించడం ఇదెక్కడి .... న్యాయమని రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రాణీల్ చందర్ ధ్వజమెత్తారు. ఇదేనా మీరు జబ్బులు చరచుకుంటూ చెప్పుకొనే ప్రజాపాలన అని, ప్రజల శ్రమ రక్తం పన్నుల రూపం లో కట్టించుకొని వాటిని అధికారికంగా ఓట్లు కొనుటకు మీ ఇష్టం వచ్చిన దగ్గర పథకాలు అమలు చేసి మిగతావారికి మొండి చేయి చూపడం ముమ్మాటికీ రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలని తుంగలో తొక్కడమే అని విరుచుకుపడ్డారు.గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచుల బిల్లులు ఆపేయడం ఫెడరల్ స్ఫూర్తికే విరుద్ధమని, రాష్ట్రానికే నిధులకొరకు వారానికోసారి ఢిల్లీ వెళ్తున్న మీరు ..అదే స్ఫూర్తితో సర్పంచుల పెండింగ్ బిల్లుల గురించి గత పదహారు నెలలుగా చెప్పులరిగేలా తిరుగుతున్న తెలంగాణ మొత్తం 12769 సర్పంచుల బిల్లుల్ని ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు.మీకొకనీతి సర్పంచులకో నీతిఅని దుయ్యబట్టారు. కొడంగల్‌కి వేల కోట్లు కేటా యించారు. కానీ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12769 సర్పంచులకు ఎందుకు అన్యాయం చేస్తున్నారని అడిగారు. గత పదహారు నెలలుగా లక్షన్నర కోట్ల అప్పుచేసినారు కానీ రాష్ట్ర సర్పంచుల బిల్లులు ఆపేయడం మాత్రం ఎంతవరకు సమం జసమన్నారు. ప్రైవేట్ కాంట్రాక్టర్ ల బిల్లులు నలభై వేల కోట్లు చెల్లించిన మీరు సర్పంచుల 1300 కోట్ల పెండింగ్ బిల్లులు ఆపడం మాత్రం సిగ్గుచేటని అన్నారు.అందాల పోటీలకు వందల కోట్లు ఖర్చు చేస్తున్నారు కానీ అభివృద్ధి పనులు చేసిన సర్పంచులకు బిల్లులు ఇవ్వడానికి మనసు రావట్లేదా? అని ప్రశ్నించారు.గురువారం సర్పం చుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని చేప డుతున్న శాంతియుత నిరసన కార్యక్రమాలలో భాగంగా సర్పం చులను ముందస్తు అరెస్ట్ చేయడం దారుణ మని ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని అన్నారు. వెంటనే మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. శాంతి యుత నిరసన చేస్తున్న జడ్చర్ల మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, మండల ఉపా ధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి రవీం దర్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారని తెలిపారు.

పందులను తరలించాలని గ్రామస్తుల తీర్మానం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్



నవాబుపేట మండలంలోని కొల్లూరు గ్రామ పంచాయతీలో గ్రామ సభ పంచాయతి కార్యదర్శి నర్సింలు అధ్యక్షతన గ్రామములో నడిచే సంత వేలం పాటలో ఒక లక్ష మూడు వందలకు గ్రామ నివాసి అగ్గనూరు కుమార్ దక్కించుకున్నారు. గ్రామ ప్రజలు గ్రామంలో ఉన్న సమస్యల గురించి చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామములో ఉన్న పందుల నుండి పంటలు,గ్రామంలో ఇండ్లల్లో వంట సామగ్రి పాడు చేయడం జరుగుతుందన్నారు.ఇండ్లల్లో తిరగడం వలన చిన్న పిల్లలు రోగాల బారిన పడుతున్నారని గ్రామ ప్రజలు అధికారులను వేడుకున్నారు.వారం రోజుల్లో పందుల తరలింపు పై చర్య తీసుకోలేకపోతే పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని ప్రజలు అన్నారు.గ్రామ సభ లో స్పెషల్ అధికారి కరుణాకర్,ఎంపీఓ బద్రునాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,గ్రామ పెద్దలు చందర్ నాయక్, రాజు,వడ్ల నరసింహచారి, వాసుయాదవ్, ఖాజా మైనోద్దీన్, లంబ వెంకటయ్య,కంకంటి కృష్ణయ్య, గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో అభిమన్యు రెడ్డి ..

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్



పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం గురువారం సాయ ంత్రం రాజాపూర్ మండల్ చొక్కం పేట్ గ్రామంలో బీఆర్ఎస్ యువ నేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి రాజాపూర్ మండలంలోని ముస్లిం సోదరులకు చొక్కంపేట్ గ్రామంలో ఇఫ్తార్ విందులో హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పట్ల ప్రభాకర్ మాజీ ఎంపీపీ హన్మగాళ్ల నర్సింహులు, మాజీ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి , అలాగే ఉమ్మడి బాలానగర్ వైస్ ఎంపీపీ వెంకటచారి , గోపాల్ రెడ్డి, చెన్నారెడ్డి, ఉమ్మడి బాలానగర్, రాజాపూర్ పలువురు నాయకులు, యూత్ నాయకులు, తదితరులు,పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై జాగ్రత్తలు తీసుకోవాలి

నవ తెలంగాణ మహబూబ్ నగర్



పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా మండుటలు విధి నిర్వహణ చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు ఆరోగ్యం పట్ల జాగ్రత్త లు ఎస్పీ డి.జానకి సూచించారు.గురువారం వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని,రోడ్లపై విధులు నిర్వర్తించే ట్రాఫిక్ సిబ్బందికి కూల్ వాటర్ బాటిల్స్ ,క్యాప్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "వేసవి కాలంలో ఎండలు తీవ్రంగా ఉండటంతో రోడ్లపై నిరంతరం సేవలు అందించే మా ట్రాఫిక్ సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపై నిరంతరం విధులు నిర్వర్తించే పోలీసులు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యవసరం. అందుకే, వారికి తగిన రక్షణ కల్పించేందుకు వాటర్ బాటిల్స్, క్యాప్‌లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ భగవంత్ రెడ్డి, భూత్పూర్ సిఐ రామకృష్ణ, ట్రాఫిక్ గోపాల్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మాన్యువల్ స్కావెంజర్స్‌పై అవగాహన కల్పించాలి



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మాన్యువల్ స్కావెంజర్స్ పై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సూచనలు పాటిస్తూ పారదర్శకంగా, గోప్యతకు తావు లేకుండా సర్వే నిర్వహించి రిపోర్టు తయారు చేయాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరం లో జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మాన్యువల్ స్కావెంజింగ్ పై సర్వే చేయుటకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం " నమస్తే స్కీమ్ " / " నమస్తే పోర్టల్" ద్వారా దేశం మొత్తం మాన్యువల్ స్కావెంజింగ్ ఇంకా ఎక్కడైన జరుగుతుందా అని తెలుసుకొనుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి లో సర్వే కమిటీలను ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి మెంబర్ సెక్రటరీ గా,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి,మున్సిపల్ కమిషనర్లు,జిల్లా పంచాయతీ అధికారి,రైల్వే స్టేషన్ మాస్టర్ సభ్యులుగా సీఐటీయూ స్టేట్ లీడర్ కమ్యూనిటీ ప్రతినిధి గా కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాన్యువల్ స్కావెంజింగ్ ఉందా తెలుసుకొనుటకు పంచాయతీ అధికారి,మున్సిపల్ కమిషనర్ లు సర్వే నిర్వహించి నమస్తే స్కీమ్,నమస్తే పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,, మెంబర్ సెక్రటరీ,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సుదర్శన్,సభ్యులు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్,జిల్లా పంచాయతీ అధికారి పార్థ సారథి, సీఐటీయూ నాయకులు వెంకటేశ్ ,మున్సిపల్ కమిషనర్లు (మహబూబ్‌నగర్, భూత్పూర్, జడ్చర్ల దేవరకద్ర) తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉగాది కవి సమ్మేళనం

నవతెలంగాణ- మహబూబ్ నగర్

లుంబిని హైస్కూల్,ఆకృతి హైస్కూల్, పాలమూరు సాహితీ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు ఉగాది కవిసమ్మేళనం,పొర్ల లింగప్ప రచించిన "పరమాత్మ దర్శనం" పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు పాలమూరు సాహితి అధ్యక్షులు డా.భీంపల్లి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.శుక్రవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని లుంబిని పాఠశాలలో సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించే కవిసమ్మేళనానికి ముఖ్యఅతిథిగా, పుస్తకావిష్కర్తగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి విచ్చేస్తారన్నారు. పాఠశాల అకాడమిక్ అడ్వైజర్ కె.లక్ష్మణ్ గౌడ్ సభాధ్యక్షత వహిస్తారని, విశిష్ట అతిథిగా ప్రముఖ న్యాయవాది వి.మనోహర్ రెడ్డి, ఆత్మీయ అతిథిగా అకాడమిక్ కోఆర్డినేటర్ జి.రఘులు విచ్చేస్తారన్నారు.పుస్తక సమీక్షకులుగా ప్రసిద్ధ వ్యక్తిత్వ వికాస నిపుణులు, గిన్నిస్ రికార్డు హోల్డర్ డా.వంగీపురం శ్రీనాథాచారి చేస్తారన్నారు.ప్రతి ఒక్క కవికి మెమెంటోతో సన్మానం చేయనున్నట్లు ఆయన తెలిపారు.కావున ఈ కవిసమ్మేళనానికి కవులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

ప్రజల సహకారతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

- పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు



నవ తెలంగాణ -మిడ్జిల్

ప్రజల సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యమవు తుందని పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు అన్నారు. గురు వారం మండలంలోని వాడ్యాల్ గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ప్రజలం దరూ కూడా ప్రభుత్వం తీసు కొస్తున్న సంక్షేమ పథకాలను సద్విని యోగం చేసుకోవాలని సూచిం చారు. గ్రామంలో 100శాతం ఇంటి పన్ను చెల్లించి గ్రామ అభివృద్ధికి సహక రించాలని కోరారు. ప్రజల సహ కారంతోనే అభివృద్ధి సాధ్య మవుతుందని ప్రజలకు వివరి ంచారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రజలు కూడా అవ గాహన కలిగి ఉండాలని సూచిం చారు. గ్రామాలను అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్ర మంలో గ్రామ ప్రజలు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పత్రిక పకటన

మహరాజశ్రీ గౌరవ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, మహబూబ్ నగర్
ఓ.ఎస్.నెం.107 / 2021

పి.డి. ఆర్నాల్డ్
... పిటిషనర్ / వాది
మరియు
శ్రీమతి పి.డి. ఎలిజబెత్ మరియు ఇతరులు
రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

టు,
శ్రీమతి ఎల్.మాధవి భర్త కీ॥శే॥రాజేశ్వర్, వయస్సు:57 సం॥లు, వృత్తి:ప్రైవేటు ఉద్యోగిని, నివాసము:ఇం.నెం.1-7-166 /9, కొత్తగంజ్, మహబూబ్‌నగర్ పట్టణము & జిల్లా గారు రెస్పాండెంట్ నెం.3

పై తెల్పిన ప్రతివాది నెం.3 గారికి ఓ.ఎస్.నెం. 107/2021 లో నోటీసు తామీలు కొరకు గౌరవ జూనియర్ సివిల్ జడ్జి మహబూబ్‌నగర్ కోర్టు గారు పత్రిక ప్రకటన ద్వారా నోటీసులు తామీలు కొరకు ఉత్తర్వులు జారీ చేసినారు. కావున శ్రీమతి ఎల్. మాధవి భర్త కీ॥శే॥రాజేశ్వర్ గారు ఈ పత్రిక ప్రకటన ద్వారా నోటీసులుఅందుకొని తేది:22-04-2025 నాడు ఉదయము 10:30గం॥లకు గౌరవ కోర్టులో తమరు స్వయంగా గాని, లేక న్యాయవాది ద్వారా గాని, హాజరు కాగలరు. లేనిచో కోర్టు వారు తమరి పరోక్షంలో తగు ఉత్తర్వులు జారీ చేయగలరు.

కోర్టు ఉత్తర్వుల మేరకు ఈ పత్రిక ప్రకటన జారీ చేయనైనది.

ఇట్లు
జి.విక్రమ్ దేవ్
న్యాయవాది
ఇం.నెం.1-3-75/40జి/4,
సద్దలగుండు, రాజేంద్రనగర్,
మహబూబ్‌నగర్
Cell :8374169905

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

• డీఈవో అబ్దుల్ ఘని



నవతెలంగాణ-పాన్‌గల్

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని అన్నారు. గురు వారం మండల కేంద్రంలోని ప్రథమిక పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి బడి పిల్లల సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఆటపాటలతో నాణ్య మైన విద్యతో పాటు ఉచితంగా దుస్తులు, మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ, మాజీ సర్పంచులు రాములు యాదవ్, జి.రాములు, మాజీ జెడ్పీటీసీ రవికుమార్, మాజీ ఎంపీటీసీలు, పాణిగల్ ప్రాథమిక పాఠశాల కోఆర్డినేటర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చెక్ పోస్ట్ ఏర్పాటుకు స్థల పరిశీలన



నవతెలంగాణ-ఆత్మకూరు

అమరచింత మండల పరిధిలోని జూరాల ప్రాజెక్టు వద్ద చెక్ పోస్టు ఏర్పా టు కోసం గురువారం ఎస్పీ రావుల గిరిధర్ స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూరాల ప్రాజెక్టు మీదుగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక తదితర ప్రాంతాలకు వాహనాలు అధికంగా వెళ్తుండడంతో రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ చెక్ పోస్ట్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. అందుకు గాను స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆత్మకూరు సీఐ శివకుమార్, అమరచింత ఎస్సై సురేష్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలు ఎత్తేసేందుకు కుట్ర

• గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న బాల్యనాయక్

నవతెలంగాణ-పాన్‌గల్

రాజీవ్ యువవికాసం పేరుతో ట్రైకా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు గతంలో మంజూరైన రుణాలను ఎత్తివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్ అన్నారు. మండల పరిధిలోని తెల్లరాళ్లపల్లి తండాలో గురువారం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎంపికైన లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బాల్యనాయక్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరుతో కార్పొరేషన్ రుణాలను ఎత్తివేసేందుకు కుట్ర చేస్తుందన్నారు 2019 సంవత్సరంలో గిరిజన కార్పొరేషన్ ద్వారా వనపర్తి జిల్లాలో వందలాది మంది రుణాల కోసం దరఖాస్తు చేస్తే అప్పటి ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా 181 మంది లబ్ధిదారులను ఎంపిక చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ వికాసంతో గతంలో మంజూరైన రుణాలు చెల్లించకుండా ఎత్తివేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. 2019 మంజూరైన రుణాలు రద్దు చేస్తే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు బాబునాయక్, చిట్టెమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

వసతులు కరువు

• ఎండలో టెంట్లు, తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న ఉపాధి కూలీలు
• వసతుల కల్పనలో అధికారులు విఫలం : ప్రజా సంఘాల నాయకులు

నవతెలంగాణ-పాన్‌గల్

గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి పనుల వద్ద సరియైన వసతులు లేక పోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజా సంఘాల నాయకులు అంటున్నారు. ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉన్నా సంబంధిత అధికారులు కనీసం టెంట్లు, తాగునీటి వసతి కూడా కల్పించ లేక పోతున్నారని వారు ఆరోపిస్తున్నారు. పానగల్ మండలంలో 28 గ్రామపంచాయతీలో 6వేల జాబ్ కార్డులు ఉండగా ప్రస్తుతం సుమారు 2వేల మంది ఉపాధి కూలీలు పనులకు వెళ్తున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి పనుల వద్ద కూలీలకు తాగు నీరు, సేద తీర్చుకునేందుకు టెంట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉండడం లేదంటున్నారు. మండుటెండల్లో కొలతల ప్రకారం పనులు చేస్తున్న కూలి డబ్బులు రూ.150 నుంచి రూ.200 రావడం లేదని కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేసవి అలవెన్స్ కల్పించడం లేదని, కుటుంబానికి 200 రోజులు పని దినాలు కల్పించి రూ.600 కూలి చెల్లించాలని పోరాటాలు నిర్వహిస్తున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని తెలంగాణ గిరిజన సంఘం, తెలంగాణ వ్యవ సాయ కార్మిక సంఘం నాయకులు అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి పథకానికి నిధులు తగ్గించి కోత విధిస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి కూలీలు 60 రోజుల నుంచి పని చేసినా నేటికీ వారి ఖాతాల్లో కూలి డబ్బులు జమ కాలేదంటున్నారు. కూలి డబ్బు రాకపోవడంతో కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలని ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కూలీలకు పని ప్రదేశాల్లో వసతులు కల్పించాలని, పని చేసిన వారం రోజుల్లో కూలీల ఖాతాలో డబ్బులు జమ చేయాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.



ఎండలో పనులు చేస్తున్న ఉపాధి కూలీలు

రెండు నెలల కూలి రాలేదు



రెండు నెలల నుంచి ఉపాధి పనులు చేస్తున్నా ఇప్పటి వరకు కూలి డబ్బులు రాలేదు. కూలి డబ్బులు ఇవ్వకుంటే తమ కుటుంబాలు ఎలా గడవాలి.

- చెన్నమ్మ, తెల్లరాళ్లపల్లి తండా

వసతులు కల్పించడం లేదు



ఉపాధి హామీ పథకంలో ఎండలో పని చేస్తునాం. సేద తీర్చుకునేందుకు టెంట్లు ఏర్పాటు చేయడం లేదు, తాగునీరు , ఓ ఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వడం లేదు.

-మంగమ్మ, కేతపల్లి గ్రామం

నిధులు వచ్చిన వెంటనే చెల్లిస్తాం



ఉపాధి కూలీలకు 60 రోజుల కూలి డబ్బులు చెల్లిం పుపై ఎంపీడీఓ గోవిందరావును వివరణ కోరగా ఉపాధి హామీ పనిచేసిన కూలీలకు డబ్బులు రాకపోవడం వాస్తవం ప్రభుత్వం నిధులు విడుదల చేసిన వెంటనే కూలీల ఖాతాలో జమవుతాయి. పని ప్రదేశంలో వసతులు ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించామని తెలిపారు.

- గోవిందరావు, ఎంపీడీవో

పేద ముస్లింలకు చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న ఖాజామైనొద్దీన్

నవతెలంగాణ-మదనాపురం

మండలంలోని దుప్పల్లి గ్రామంలోని పేద ముస్లిం మహిళలకు గురు వారం జిల్లా మైనారిటీ కార్యదర్శి, దుప్పల్లి నూరే మజీద్ అధ్యక్షుడు ఎండీ. ఖాజమైనొద్దీన్ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి రంజాన్ పండుగను జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎండి.ఖాసిం, నజీర్, పాషా, చాంద్ పాషా, జహంగీర్, గౌస్, ఇమామ్, ఖాదర్, శర్ఫొద్దీన్, నవాజ్, ఖుర్బాన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

• సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకుడు జబ్బార్

నవతెలంగాణ-మదనాపురం



తాసీల్దార్ కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

గ్రామాల్లో తిష్ట వేసిన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకుడు ఎండీ.జబ్బార్ డిమాండ్ చేశారు. మదనాపురం మండల కేంద్రంలో గురువారం సీపీ ఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల రైతులు, ప్రజలతో కలిసి తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జబ్బార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మండలంలోని ఏనుకుంట రిజర్వాయర్ నీళ్లపంటలకు అందక పోవడంతో తిరుమలయ్యపల్లి గ్రామ రైతులు ఆందోళనలో ఉన్నారన్నారు. కాలువల్లోని మట్టి, సిల్ట్, జమ్మును తొలగిస్తేనే నీళ్లు పారుతాయన్నారు. దుప్పల్లి దళితులకు చెందిన 70 ఎకరాలకి నీరందించేందుకు మోటార్లను రిపేరు చేయించాలన్నారు. దంతనూరు గ్రామంలో బోర్ల ద్వారా నీళ్లు అందకపోవడంతో 100 ఎకరాల పంట ఎండిపోయేటట్లు ఉందన్నారు. గోవిందహళ్లి గ్రామంలో రాంరెడ్డి బొంద దగ్గర చెక్ డ్యాం నిర్మిస్తే సౌలభ్యంగా ఉంటుందన్నారు. దుప్పల్లి, కొన్నూరు బుడగ జంగాల బస్తీ, పెద్ద తండా, గోవిందహళ్లి తదితర గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. దుప్పల్లిలో అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని వాటికి సొంత భవనాలు నిర్మించాలన్నారు. కొత్తపల్లి లిఫ్ట్ కింద వేల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేశారని ఇప్పుడు వాటికి నీళ్లు అందక రైతులు సతమతమవుతున్నారన్నారు. రామన్‌పాడు ప్రాజెక్టు కాలువల షట్టర్లను రిపేరు చేయించాలన్నారు. ఆరు గ్యారెంటీలతో ఆదుకుంటామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సరిగా రుణమాఫీ చేయలేదని, రైతు బంధు అధోగతి పట్టించిందని విమర్శించారు. కేవలం ఒకే గ్రామాన్ని ఎంపిక చేసుకుని డబుల్ బెడ్ రూం ఇండ్లను చేపడితే మిగతా గ్రామాల సంగతి ఎంటో తేల్చాలన్నారు. అధికారులు గ్రామాల్లోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో సీపీఎం మండల కార్యదర్శి వెంకట్ రాములు, నాయకులు బడికిని విష్ణు, ప్రసాద్, వెంకటేష్, చిరంజీవి, చెన్నయ్య, మనివర్ధన్, మాసన్న, ఆయా గ్రామాల రైతులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

వన్ టైం సెటిల్మెంట్ సద్వినియోగం చేసుకోండి

• మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి

నవతెలంగాణ-పెబ్బేరు

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల్లో ఆస్తిపన్ను చెల్లిపుకోసం అమలు చేస్తు న్న వన్ టైం సెటిల్మెంట్ పథకాన్ని పురపాలక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ అశోక్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆస్తి పన్ను బకాయిలపై విధించిన వడ్డీ పై 90శాతం రాయితీ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఈ అవకాశం ఈనెల 31వరకు ఉందని దీనిని పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గతంలో 25 శాతం పెనాల్టీ ఉన్న ఇంటి పన్నును యజమాని ఒక లక్ష 96 వేలు చెల్లించారని కమిషనర్ పేర్కొన్నారు. అదేవిధంగా నల్ల బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

బీమా చెక్కు అందజేత



బీమా చెక్కు అందజేస్తున్న ఎల్ఐసీ ఏజెంట్ చిరంజీవి

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన మండ్ల కురుమయ్య కుటుంబానికి మంజూరైన రూ.2.40 లక్షల ఎల్ఐసీ బీమా డబ్బును గురువారం వనపర్తి బ్రాంచ్ ఏజెంట్ మందడి చిరంజీవి మృతుడి భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ఐసి ఏజెంట్ మాట్లాడుతూ ఎల్ఐసి బీమా చేయడం ద్వారా మీ కుటుంబానికి రక్షణగా ఉంటుందని ప్రతి ఒక్కరూ ఎల్ఐసి పాలసీ తీసుకొని మీ కుటుంబానికి రక్షణగానిలవాలని సూచించారు.

పెండింగ్ బిల్లులు అడిగితే అరెస్టులా



నవతెలంగాణ-మదనాపురం

గత ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధికోసం చేపట్టిన పనులకు పెండింగ్ బిల్లులు చెల్లించమంటే కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించడం విడ్డూరంగా ఉందని మాజీ మాజీ సర్పంచులు విమర్శించారు. గురువారం పెండింగ్ బిల్లుల అడిగేందుకు అసెంబ్లీలో నిరసన తెలపడానికి వెళ్తున్న తమను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు వారు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధిని గావించిన తమ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టి బిల్లులు చెల్లించకుండా జాప్యం చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రామన్నాడు కురుమూర్తి, తిరుమలయ్యపల్లి టి.కె కృష్ణ, శంకరమ్మ పేట రాజ్ కుమార్,దంతనూరు జమ్ములు,రమేష్,శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వస్తే చర్యలు తప్పవు

• మండల వైద్యాధికారి రాజశేఖర్

నవతెలంగాణ-వీపనగండ్ల



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రాజశేఖర్

విధుల పట్ల నిర్లక్ష్యం ఇస్తే చర్యలు తప్పవని మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ అన్నారు మండల కేంద్రంలోని సామాజికార్యకి కేంద్రంలో వైద్య సిబ్బందికి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామాలలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం అందించాలన్నారు. ఎండా కాలంలో వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు అందుబాటులో ఉంచాల ని కోరారు. గ్రామాలలో పల్లె దవఖానాల్లో డాక్టర్లు అందుబాటులో ఉండాలని గర్భవతులకు, బాలింతలకు తగు జాగ్రత్తలు, సూచనలు అందిస్తూ, ప్రస వాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలన్నారు. విధుల పట్ల ఎవరైనా అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్ప వని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్స్ హిమవర్ధన్, కరుణశ్రీ, భాగ్యశ్రీ సూపర్వైజర్స్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎం ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన ఓపెన్ హౌస్ కార్యక్రమం

• ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలోని ఎన్‌వీ రామన్ హైస్కూల్‌లో బుధ, గురువారాల్లో పాఠశాల ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ శ్రీధర్ గౌడ్ ప్రిన్సిపాల్ హన్సి ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సరీ నుండి 5వ తరగతి విద్యార్థులకు విద్యా ప్రతిభ అభ్యసన ప్రక్రియను తెలుసుకునేందుకు 80 రకాల ప్రాజెక్టులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మ్యాథమెటిక్స్, ఇంగ్లీష్, సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి వాటికి సంబంధించిన స్టడీ మెటీరియల్ ఏర్పాటు చేసి విద్యార్థులతో తల్లి దండ్రులకు అవగాహన కల్పించారు. విద్యార్థి తమ తల్లిదండ్రులతో ప్రాజెక్టు లోని వివిధ విషయాలను, సమాధానాలు రాబట్టేం దుకు ప్రయత్నం చేశారు. వివిధ సబ్జెక్టులోని అంశాలను బొమ్మల రూపకంలో ఏర్పాటు చేసి విద్యార్థులు త్వరగా అవగాహన చేసినట్టుకునే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. వచ్చే విద్యా సంవత్సరం 2026-27 సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ కూడా ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు పాఠశాల డైరెక్టర్ శ్రీధర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



'సీసీ రోడ్ల ఏర్పాటుతోనే గ్రామాల అభివృద్ధి'



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న గ్రామ నాయకులు

నవతెలంగాణ - ఊరుకొండ

గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లను ఏర్పాటు చేయడం గ్రామాల అభివృద్ధికి కీలకమని.. గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర, దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని మాజీ వార్డు సభ్యులు బొల్గం నరేందర్ గౌడ్ అన్నారు. గురువారం ఊరుకొండ మండలం మాదారం గ్రామంలోని 4వ వార్డులో మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే.అరుణమ్మ సహకారంతో సీసీ రోడ్ల పనిని గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించారు. సీసీ రోడ్డు నిర్మాణానికి కేంద్ర నిధులు కేటాయించడం పట్ల గ్రామ ప్రజలు హర్ష వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో గ్రామాల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని పేర్కొన్నారు. కార్య క్రమంలో గ్రామస్తులు, యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో గురువారం సాయంత్రం నూరు మసీదులో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి.రఫీక్, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశానుసారం రంజాన్ పండుగ సందర్భంగా ఉపవాస దీక్షలు చేస్తున్న మైనార్టీ లకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు మసీదు కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి రహమతుల్లా, గంగ, మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వం ప్రాజెక్టులను పట్టించుకోలేదు

• కాంగ్రెస్‌మండల నాయకుడు శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ-మదనాపురం

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో జూరాల, రామన్పాడ్ ప్రాజెక్టులను పట్టించుకున్న పాపాన పోలేదని మండల కాంగ్రెస్ నాయకులు చాపల శ్రీదర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రామన్పాడ్ ప్రాజెక్టులో స్టాప్ లాగ్ గేట్స్‌కి పిలిచిన టెండర్ పనులకి బిల్లులు చెల్లించక గుత్తేదారు పనిని మధ్యలో నిలిపి వేసిన సంగతి అందరికి తెలిసిందేనన్నారు. మరమ్మతు విషయాలపై స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగానే రామన్ పాడ్ జలాశయాన్ని సందర్శించి పనులు తిరిగి ప్రారంభించాలని అధికారులను ఆదేశించారన్నారు. రామన్ పాడ్ కుడి, ఎడమ కాలువలు గేట్స్ విషయానికి వస్తే వాటి పరిస్థితి కూడా గత ప్రభుత్వం టెండర్స్ పిలిచి గాలికి వదిలేశారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత గేట్స్ సంబంధించిన పనులకు సంబంధించి ఈ సీజన్ లో పని పూర్తి చేసేలా అధికారులను చర్యలు తీసు కునేలా చేసింది జీఎంఆర్ చొరవతోనన్నారు. గత ప్రభుత్వ హయాంలో అజ్జకొల్లు ఆయకట్టుకు నీరు అందించే రామన్ పాడు కెనాల్ పూడికతో నిండి నీరు కిందికి పోక ఇబ్బంది పడుతుంటే చూస్తూ ఏనాడు పట్టించుకోలేదు కానీ ప్రస్తుతం రైతులకు మేమే ఛాంపియన్లమంటూ కపట ప్రేమను చూపించడం విడ్డూరమన్నారు. ప్రజా ప్రభుత్వం రాగానే అజ్జకొల్లు కెనాల్ పూడిక తీయించి రైతులకు నీరు అందే విధంగా చర్యలు తీసుకుందన్నారు. మాజీ శాసనసభ్యులు ఏనాడైనా రామన్ పాడు డ్యాంను సందర్శించారా అని ప్రశ్నించారు.

ఎమ్మెల్యే కోలుకోవాలని రుద్రాభిషేకం

నవతెలంగాణ - ఉప్పునుంతల



అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఉప్పు నుంతల మండలం లోని జప్తి సదగోడు గ్రామానికి చెందిన మిథల్ అయ్యవార్ల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మద్దెల మనోహర్ గురువారం ఉదయం కాశీవిశ్వనాథ ఆలయంలో ఎమ్మెల్యే పేరు మీద రుద్రాభిషేకం చేయించారు. ఎమ్మెల్యే ఆరోగ్యం మేరుగుపడి త్వరగా కోలుకోవాలని మనోహర్ తదితరులు ఆకాంక్షించారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శుక్రవారం | మార్చి 28, 2025 | www.navatelangana.com

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు తెలంగాణ రాష్ట్ర నూతన కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశం సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలకు రూ.2500, ఇందిరమ్మ ఇండ్లు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, విద్యార్థులకు స్కూటీలు అనేక రకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 14 మాసాల కాలంలో ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయకుండా పరిపాలన సాగిస్తుందని ఆయన అన్నారు. కేవలం ఇందిరమ్మ ఇండ్ల పేరుతో సర్వే నిర్వహించి లబ్ధిదారులకు ఇల్లు కేటాయిస్తున్నామని మాటలే తప్పించి పేదలకు ఇల్లు రావడం లేదని ఆయన అన్నారు. అదేవిధంగా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని మాట ఇచ్చి వారిని మోసం చేసిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో కేవలం బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ మూడు పార్టీల మాటల యుద్ధం తప్పించి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ప్రచారం ఏమీ లేదన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, కే.గీత, బి.ఆంజనేయులు, ఎం.ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాసులు, డి.ఈశ్వర్, శివ వర్మ, పొదిల రామయ్య, గుంపల్లి అశోక్, దశరథం, బాలస్వామి, లక్ష్మణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

బిజినపల్లి మండలంలోని నంది వడ్డేమాన్ గ్రామానికి చెందిన మ్యాతరి నరసింహ ఇటీవల అనారోగ్యానికి గురై చనిపోయారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న స్థానిక బీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, రాజేష్ కుమార్ వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా వారి కుటుంబానికి మనోధైర్యాన్ని చెప్పి ఎల్లవేళలా మీ కుటుంబానికి అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. ఇదేవిధంగా ఈ గ్రామంలో చనిపోయిన నిరుపేదలకు వారు అండగా ఉంటూ ఆర్థిక సహాయం అందజేస్తూ తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఇది నా స్వార్థ పూర్వకంగా కాకపోయినా సమాజ సేవ కోసం నేను నా వంతు ఆర్థిక సహాయం చేస్తున్న సేవ అని విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ ఊసన్న, మెట్రో న్యూస్ రిపోర్టర్ మ్యాతరి దాసు, గ్రామ యువకులు వీరస్వామి, ఉప్పుగంటి రాజు, అంజి పాల్గొన్నారు.

అనాథలైన చిన్నారులకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

కోడేరు మండల పరిధిలోని రాజాపూర్ గ్రామానికి చెందిన బొల్లెద్దుల రాముడు అకాల మరణం చెందారు. దీంతో వారి ముగ్గురు పిల్లలు అనాథలయ్యారు. విషయం తెలుసుకున్న నాగులపల్లి గ్రామానికి చెందిన ఆర్మీ అంజి తన తోటి మిత్రులతో చర్చించి ఆ కుటుంబానికి ఆర్థికంగా సహాయం అందిద్దామని ఆలోచించి అనాథలైన ముగ్గురు చిన్నారులకు రూ.12వేలు ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో చిన్నారులకు మా వంతు సహకారం అందిస్తామని భరోసా కల్పించారు. రమేష్ చిక్కేపల్లి, శ్రీనివాసులు, శివ టీచర్, సిరాజుద్దీన్, బొల్లెద్దుల శివ, తిరుపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

టెంకాయ వేలం రూ.11లక్షల 10వేలు



నవతెలంగాణ-చారకొండ

మండల పరిధిలోని శిరసన గండ్ల గ్రామంలోని అపర భద్రాదిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో శ్రీరామనవమి కి జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా కొబ్బరికాయలు అమ్ముకొనుటకు కొబ్బరికాయ బహిరంగ వేలం నిర్వహించారు. వేలం పాటలో పాల్గొన్న షాద్‌నగర్ ప్రాంతానికి చెందిన నవీన్ రూ.11లక్షల 10వేలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ డెరం రామశర్మ ఈవో ఆంజనేయులు, సీనియర్ అసిస్టెంట్, నిరంజన్, గ్రామస్తులున్నారు.

నేడు తీన్మార్ మల్లన్న రాక

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఉదయం 10గంటలకు నాగర్‌కర్నూల్ జిల్లాలోని తీగల వెంకటస్వామి ఫంక్షన్ హాల్‌కు రానున్నరని బిజినేపల్లి మండల బీసీ సంఘం అధ్యక్షులు సత్యశీల సాగర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భూములు, ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులతో మాట్లాడడానికి వస్తున్న ఆయన వస్తున్నారు. మండల బహుజనులు అధికసంఖ్యలో పాల్గొనాలని విజయవంతం చేయాలని బీసీ సంఘం మండల అధ్యక్షులు సత్యశీలసాగర్ తెలిపారు.

రేషన్ డీలర్లతో తహసీల్దార్ సమావేశం



నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండల కేంద్రంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయంలో గురువారం తహసీల్దార్ రామకృష్ణయ్య రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం వచ్చే నెల నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందేవిధంగా చూడాలని డీలర్లకు ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్, సిబ్బంది, మండల రేషన్ డీలర్లు ఉన్నారు.

తాగి వాహనం నడిపిన వ్యక్తికి 4 రోజుల జైలు శిక్ష

వెల్దండ : మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తికి కల్వకుర్తి జేఎఫ్ సీఎం కోర్టు న్యాయమూర్తి జాడ కావ్య 4 రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు. మార్చి 19న వెల్దండ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో కల్వకుర్తి మండలం భగత్ సింగ్ తండాకు చెందిన ఇస్లావత్ శీను అనే వ్యక్తి మద్యం తాగి వాహనం నడుపుతూ పోలీసులు పట్టుబడ్డాడు. మద్యం తాగి ఎవరు వాహనాలు నడపద్దని ఎస్సై తెలిపారు.

అదరగొట్టిన మధు గైక్వాడ్

- 19 బంతుల్లో 42 పరుగులు



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల ప్రీమియర్ లీగ్-1(యూపీఎల్)లో భాగంగా తాడూరు టైగర్స్ గురువారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో ఆర్‌సీబీ ఉప్పునుంతల జట్టు కెప్టెన్ మధు గైక్వాడ్ ధనాధన్ ఇన్నింగ్స్ చెలరేగాడు. కేవలం 19 బంతుల్లో 4ఫోర్ల 3 సిక్సర్ల సాయంతో 42 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా ఘనంగా నిలిచాడు. తాడూరు టైగర్స్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత ఓవర్లలో 141/10(19.5) రాణించింది. చేజింగ్ బరిలోకి దిగిన ఆర్‌సీబీ ఉప్పునుంతల నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 144 పరుగులతో ఘన విజయం సాధించింది. బరిలోకి దిగిన మధు గైక్వాడ్ స్కోర్ బోర్డు పరిగెత్తింది. ప్లేయర్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సిరీస్ మధు గైక్వాడ్ కైవసం చేసుకున్నాడు. మధు గైక్వాడ్‌కు క్రికెట్ అభిమానులు, యువత తదితరులు గెలుపు, మెరుపు పరుగులపై పలువురు వర్షం వ్యక్తం చేశారు.

గ్రంథాలయాల్లో సిబ్బంది కొరత

- పట్టించుకోని పాలకులు, అధికారులు

నవతెలంగాణ-అచ్చంపేట

నాగర్‌కర్నూల్ జిల్లాలో గ్రంథాలయాలలో సరిపోను సిబ్బంది లేకపోవడం వల్ల నిర్వాణ కష్టంగా మారింది. దీనికి తోడు నిధుల కొరత కారణంగా గ్రంథాలయాలు నిర్వీర్యం అవుతున్నాయి. నిరుద్యోగులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారు సమాచారం సేకరణ కోసం గ్రంథాలయాలను ఆశ్రయిస్తున్నారు. ఆయా మండల కేంద్రాలలోని గ్రంథాలయాలలో న్యూస్ పేపర్ల రీడింగ్ కోసం, ఇతర పరిజ్ఞానం కోసం హాస్టల్ విద్యార్థులు, గ్రామీణ ప్రాంతం విద్యార్థులు నిరుద్యోగులు గ్రంథాలయాలకు వస్తుంటారు. అలాంటి గ్రంథాలయాలు నిర్వహణ సక్రమంగా లేదని పాఠకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం పాఠకులకు తాగునీరు సౌకర్యం, మూత్రశాలలు కల్పించలేకపోతున్నారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో పాఠకులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, పోటీ పరీక్షలకు సన్నతమవుతున్న నిరుద్యోగులకు గ్రంథాలయంలో మధ్యాహ్న భోజన వసతి, మూత్రశాలలు, మరుగుదొడ్లు, నీటి సౌకర్యం కల్పించాలని నిరుద్యోగులు, పాఠకులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న సిబ్బందికి గతం మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో పండుగకు పస్తులుండాల్సి వస్తుందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విజ్ఞాన కేంద్రాలకు సరిపోను నిధులు కేటాయించడంలో పాలకులు, అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రంథాలయాల పాఠకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పోటీ పరీక్షలకు పుస్తకాలు ఏర్పాటు చేస్తాం..



గ్రంథాలయాలలో ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను అందుబాటులో ఉంచుతాం. పూర్తిస్థాయిలో సిబ్బందిని భర్తీ చేసేందుకు కృషి చేస్తున్నాం. నూతన పుస్తకాలు, వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తాం. సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం.

– గంగాపురం రాజేందర్, గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మన్.

సెస్సు నిధి రూ.40 లక్షలు వసూలు..



గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల ద్వారా గ్రంథాలయాలకు రావాల్సిన సెస్సు నిధి 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.40 లక్షలు జమ అయ్యాయి. పాఠకులకు మౌలిక వసతులు సౌకర్యాలు కల్పించడానికి నిధులు వినియోగిస్తాం.

– పరమేశ్వరి జిల్లా గ్రంథాలయం ఇన్చార్జి లైబ్రరియన్.



-వేధిస్తున్న సిబ్బంది ఖాళీల కొరత..

జిల్లాలోని గ్రంథాలయాలలో సిబ్బంది ఖాళీలు వేధిస్తున్నాయి. జిల్లాలో 17 గ్రంథాలయాలున్నాయి. కేవలం ముగ్గురు లైబ్రేరియన్లు మాత్రమే ఉన్నారు. పార్ట్ టైం వర్కర్లు 7మంది, పార్ట్ టైం స్వీపర్లు 8మంది పనిచేస్తున్నారు. 12 లైబ్రేరియన్ పోస్టులు ఖాళీలున్నాయి. తప్పనిసరి పరిస్థితులలో ఒక్కరొక్కరు 4, 5 మండలాల గ్రంథాలయాలకు ఇంచార్జ్ బాధ్యత వహిస్తూ మళ్ళీ జిల్లా కేంద్రంలోని హెడ్ ఆఫీస్‌లో విధులు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా రికార్డ్ అసిస్టెంట్‌లు -5, అటెండర్లు -3, ఖాళీలున్నాయి. పూర్తిస్థాయిలో పార్ట్ టైం వర్కర్లను, పార్ట్ టైం స్వీపర్లను నియమించాల్సిన అవసరం ఉంది. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు వసూలు చేసిన ఇంటి, ఆస్తి పన్ను వసూళ్లలో 8శాతం నిధులను గ్రంథాలయాలకు చెల్లించాలి. నిధులతో గ్రంథాలయాలలో మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉంటుంది. కానీ సెస్సు నిధి వసూలు చేయడంలో కొంత ఆలోచన జరుగుతుందని తెలుస్తుంది. అదేవిధంగా కొన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు సెస్సు చెల్లించడానికి ఆసక్తి చూపడం లేదని తెలుస్తుంది.

విజయవంతమైన జాబ్ మేళా



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

ఎస్‌కేఎస్ఎస్ ఆధ్వర్యంలో బిజినపల్లి మండలం పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్)లో గురువారం నిర్వహించిన జాబ్ మేళా విజయవంతమైంది. హైదరాబాద్‌కు చెందిన ఎంఎస్ఎస్ ఎలక్ట్రానిక్‌లో ఐఫోన్ మొబైల్ అసెంబ్లింగ్ ఆపరేటర్స్‌గా పనిచేయుటకు నిర్వహించిన మేళాకు హాజరైన అభ్యర్థులను సంస్థ మేనేజర్ దక్షిణ మూర్తి, కో-ఆర్డినేటర్‌లు రేణుక, సుబ్రహ్మణ్యంలు ఇంటర్వ్యూ చేశారు. ఎంపిక చేయాల్సిన ఉద్యోగానికి సంబంధించి అభ్యర్థుల నుంచి అవగాహన సామర్థ్యాన్ని పరిశీలించేందుకు రీజనింగ్ పరీక్ష నిర్వహించారు. జాబ్‌మేళాకు 135 మంది నిరుద్యోగులు హాజరుకాగా, ప్రతిభ, అవగాహన సామర్థ్యం ఆధారంగా 43 మందిని ఎంపిక చేసి ధ్రువపత్రాలను అందించారు. ఈ సందర్భంగా మేనేజర్ దక్షిణమూర్తి మాట్లాడుతూ ఎంపికైన వారందరికీ 26 రోజులు పాటు ఉచిత వసతి, రవాణా, భోజనం సౌకర్యం కల్పిస్తూ రూ.17,200 జీతం ఇవ్వనున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ పి.రాములు మాట్లాడుతూ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే మెరుగైన అవకాశాలు పొందొచ్చని సూచించారు. ఇంటర్వ్యూ లో ఎంపికైన వారిని కళాశాల ప్రిన్సిపాల్, ప్లేస్ మెంట్ ఆఫీసర్, లైబ్రేరియన్, ప్లేస్‌మెంట్ కో-కన్వీనర్ డాక్టర్ వర్కాల శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజ, ఐక్యూ ఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ సుష్మ అభినందించారు. వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే మెరుగైన అవకాశాలు పొందొచ్చని సూచించారు. వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే మెరుగైన అవకాశాలు పొందొచ్చని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రమ్య, రమేష్, మనోజ్ కుమార్, యాదగిరి ఉన్నారు.

పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి అవసరం

- రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీయన్.రెడ్డి

నవతెలంగాణ-వంగూరు

పేదింటి ఆడపిల్లలకు కల్యాణ లక్ష్మి పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీయన్.రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 8 మంది లబ్ధిదారులకు కేవీఎన్.రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన హామీలను విడుదలవారీగా ఒకదాని వెంబడి ఒకటి నెరవేరుస్తున్నామని ఆయన అన్నారు. ఏ పథకం కూడా అమలు కాదని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను నమ్మవద్దని సూచించారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో చెయ్యని పథకాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. ఇప్పటికే ఉచిత విద్యుత్ ఉచిత బస్సు, రూ.2 లక్షల రుణమాఫీ, రైతు బంధు, రైతు బీమా, అదేవిధంగా వచ్చేనెల ఏప్రిల్ నుంచి రైతుల యొక్క పాల



బిల్లు ప్రతి నెల రెండుసార్లు తప్పకుండా బిల్లు వస్తుందని తెలిపారు. రైతులు ప్రైవేట్ డైరీలను నమ్ముకొని మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ పండితు రావు, అచ్చంపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు క్యామ మల్లయ్య, సింగిల్ విండో మాజీ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, ముత్యాల రెడ్డి, గఫూర్, జనార్ధన్, చంద్రశేఖర్, సలేశ్వర్, శివ శంకర్, కృష్ణ, తహసీల్దార్ మురళీమోహన్, డీటీ వెంకటరమణ, ఆర్ఐ వాసీమ్ తదితరులు పాల్గొన్నారు.

మురికి నీరు రోడ్డుపైకి..

- అవస్థలు పడుతున్న ప్రజలు



నవతెలంగాణ-ఉప్పునుంతల

గ్రామీణ ప్రాంతాల్లో అధికారుల పర్యవేక్షణ లోపంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీలకు ఇస్తున్న కోట్ల రూపాయల నిధులు అధికారుల పర్యవేక్షణ లోపంతో అభివృద్ధి పనులు జరగక గ్రామాలు కుంటుపడుతున్నాయి. ఉప్పునుంతల మండలంలో ప్రధానంగా తాడూరు గ్రామంలో గత భారాస ప్రభుత్వం పాలనలో ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద రహదారి నిర్మాణ పనులు ఉప్పునుంతల నుంచి తాడూరు, చెన్నారం, రాయిచెడు గ్రామం వరకు బీటీ, సీసీ రహదారి పనులు పూర్తి చేశారు. ఈ రహదారికి పైపు కల్వర్టులు 15 నిర్మించాల్సి ఉన్నప్పటికీ అవి కొన్ని చోట్లనే వేసి పూర్తి చేశారు. ఇంకా కొన్నిచోట్ల వెయ్యకుండా ప్లానింగ్ ఇంజనీర్ అధికారి పర్యవేక్షణ లోపంతో సీసీ రోడ్డుపై తాడూరు గ్రామంలో కొన్ని నెలలకొద్ది డ్రైనేజీ నీరు రోడ్డుపై చేరి కంపు కొడుతోంది. రోడ్డుపై నుంచి డ్రైనేజీ నీరు వెళ్తుండడంతో రైతులు, రోడ్డుపై వెళ్లే ప్రజలు, ప్రయాణికులు, అధికారులు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ద్విచక్ర వాహనదారులు బైకులు అదుపుతప్పి ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనలకు గురవుతున్నారు. నెలల తరబడి నీరు నిలిచి ఉండడంతో దోమలకు ఆవాసంగా మారుతోంది. దీంతో ఏం రోగాలు వస్తాయోనని ప్రజలు వణికిపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో ప్రధాన రోడ్డుపై నిలిచి ఉన్న మురుగు నీటిని తొలగించేలా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కరం చూపాలి..



గ్రామాలలో ప్రజల సమస్యల పైన అధ్యాయనం చేస్తున్నాం. గ్రామ సమస్యల పట్ల మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి. ప్రజల సమస్యలు వీధి, వాడల్లో మురుగు నీరు నిల్వ, డ్రైనేజీ కాలువలు, ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించి శాశ్వత పరిష్కారం చూపి పల్లెలను స్వచ్ఛత మార్గంలో ప్రగతి పథంలో ఉండేటట్లు చొరవ తీసుకోవాలి.

– చింతల నాగరాజు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి, ఉప్పునుంతల.

దోమల బెడద లేకుండా చర్యలు తీసుకుంటాం..



సీసీ రోడ్డులపై మురుగు నీరు నిల్వపై వాటి సమస్యలపై గతంలో చేపట్టిన పనుల లెక్కల ప్రకారం పంచాయతీ రాజ్ ఏఈని ఆదేశించి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తాం. పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది సహాయంతో మురుగు నీటిని తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమల బెడద లేకుండా తక్షణమే పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం.

– మోహన్ లాల్, ఎంపీడీవో, ఉప్పునుంతల

'ఇందిరమ్మ పాలనలో అక్రమ అరెస్టులా'



నవతెలంగాణ-వెల్దండ

కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ పాలనలో అక్రమ అరెస్టులు చేయడం ఏంటని బీఆర్ఎస్ నాయకులు పోలె అశోక్, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో వెల్దండ పోలీసులు బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నిర్బంధ పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. హామీల అమలుపై ప్రశ్నించే గొంతుకులను అణచివేయడం తగదన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యానికి విలువ లేకుండా పోయిందనీ ఎద్దేవ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో మా నాయకులు నిలదీస్తుంటే వారికి సమాధానం చెప్పలేక ఇలా అక్రమ అరెస్ట్‌లు చేపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులతో బీఆర్ఎస్‌ను దెబ్బ కొట్టే ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులకు పూర్తిగా రుణమాఫీ చేయలేదని, రైతు బంధు ఇప్పటివరకు ఏ ఒక్క రైతుకు పూర్తి చేయలేదన్నారు. అరెస్ట్ అయిన వారిలో సీనియర్ నాయకులు కొమ్ము నాగయ్య, సిరసనగండ్ల శేఖర్, అంజయ్య, సాయిలు, వెంకటయ్య, రవి, జగన్ ఉన్నారు.

'సీనియారిటీ ప్రకారం విధులు కేటాయించాలి'

నవతెలంగాణ-తిమ్మాజిపేట

ఎస్ఎస్‌సీ స్పాట్ వాల్యుయేషన్‌లో సీఈ, ఏఈలను సీనియారిటీ ప్రకారం నియమించాలి. స్పెషల్ అసిస్టెంట్లుగా ఎస్‌జీటీలను మినహాయించాలని, ఒకే వ్యక్తికి పరీక్షల విధులు, స్పాట్ విధులు వేయవద్దని, ఇప్పటికే ఎస్‌జీటీలు ఇంటర్, ఎస్ఎస్‌సీ పరీక్షల్లో విధులు నిర్వహించినందున వార్షిక పరీక్షలు, ఎఫ్ఎల్ఎన్‌లను దృష్టిలో ఉంచుకొని వారిని మినహాయించలని పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నారాయణ, గౌరవ అధ్యక్షులు అమర సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్.సాయిరెడ్డి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శివరామకృష్ణ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. తధనుగుణంగా చర్యలు తీసుకుంటారని కోరారు. ప్రతి సబ్జెక్టులో అదనంగా 10శాతం ఉపాధ్యాయులను మూల్యకణం కొరకు తీసుకోవాలి. అదేవిధంగా పదవీ విరమణకు దగ్గర ఉన్నవారినికి, చంటి పిల్లలు ఉన్నవారికి, స్పాట్ విధుల నుంచి మినహాయింపు చేయలని, స్పాట్ కేంద్రంలో కనీస వసతులు కల్పించాని, ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రతి రూమ్‌లో కూలర్‌లు ఏర్పాటు చేయాలనీ జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు.

శరీరధారుఢ్యానికి క్రీడలు అవసరం

- రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్.రెడ్డి



నవతెలంగాణ-వంగూరు

మండలంలోని పోల్కంపల్లి గ్రామంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సిజన్-1ను రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్.రెడ్డి, కల్వకుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ పండిత్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యానికి మానసిక ఉల్లాసానికి చాలా ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బాధమోని రమేష్ గౌడ్, భాస్కర్ రెడ్డి, జంగయ్య, సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీడీవో బ్రహ్మం చారి, ఆర్గనైజర్స్ నిర్వాహకులు తలారి రవీంద్రనాథ్, సాల్వాది రాజశేఖర్, భాషమోని లక్ష్మణ్, జావేద్ షఫీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

బిజినపల్లి మండల పరిధిలోని పాలెంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో మణిపాల్ సిగ్న హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలో బీమా తీసుకొన్న చెంచెట్టి తిరుమలేశు ఆకస్మిక మృతి చెందాడు. దీంతో నామినిగా ఉన్న మృతుడి భార్య అలివేలమ్మకు గురువారం బ్యాంకు మేనేజర్ బిక్షపతి సబ్ మేనేజర్ హరిబాబులు రూ.2 లక్షల బీమా చెక్కును అందజేశారు. బ్యాంకులో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరు భీమా చేసుకోవాలని సూచించారు. తద్వారా అనుకోని దుర్ఘటన సంభవిస్తే కుటుంబానికి భీమ ఆసరాగా ఉంటుందని అన్నారు

సామాజిక మాధ్యమాల్లో ..
అనుచిత పోస్టులు చేయరాదు : ఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్య మాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టే వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ యోగేష్ గోత్రం గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. రాజకీయం గాను, కుల, మత, ప్రాంతీయం గాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్య మాలలో షేర్ చేసిన చట్ట ప్రకారం.. చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాలు ఫేస్బు క్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధం గా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయ బడు తాయి ఎస్పీ తెలిపారు. సామాజిక మాధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిం దని తెలిపారు. జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. కావున ఈ తరహా నేరాలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు.

వడగళ్ల వానకు నష్టపోయిన..
రైతులను ఆదుకోవాలి : ఏఐయూకేఎస్



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని నందిపాడు, పల్లెర్ల, లకాయ పల్లి తదితర గ్రామ శివారులలో సోమవారం సాయంత్రం కురిసిన అకాల వర్షం(వడగళ్ల వాన)కు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బీ. యాదగిరి డిమాండ్ చేశారు. సీపీఐ ఎంఎల్ (మాస్ లైన్) పార్టీ, అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్) మద్దూరు మండల కమిటీల ఆధ్వర్యంలో నందిపాడు, పల్లెర్ల, దానమ్మ తండా, తహసీల్దార్ కార్యాలయం, మండల వ్యవసాయశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అనంతరం తహసీల్దార్ మహేష్‌గౌడ్, వ్యవసాయ అధికారికి వడగళ్లవానకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వినతి పత్రాలను సమర్పించారు.

వైద్య కళాశాలకు అంబులెన్స్



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాల, ఆసుపత్రికి హైదరాబాద్‌కు చెందిన వేణి రావు ఫౌండేషన్ అధినేత రత్న అంబులెన్స్‌ను దొంతం శెట్టి అప్పారావు జ్ఞాపకార్థం అంబులెన్స్‌ను గురువారం నారాయణపేట శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డికి అందజేశారు. వైద్య కళాశాలకు, ఆసుపత్రికి అంబులెన్స్‌ను అందించిన వేణి ఫౌండేషన్ కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క అంబులెన్స్ వైద్య కళాశాలకు ఆసుపత్రికి ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

కృపానందంకు పరామర్శ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఇటీవల కృపానందంకు గుండెపోటు వచ్చి హైదరాబాదులోని మెడికో ఆస్పత్రిలో చికిత్స పొంది స్టంట్ వేసుకున్న కృపానందం హైదరాబాద్ నుంచి గురువారం రాజోలి గ్రామంలోని సొంత ఇంటికి చేరుకున్నారు. ఆయన మాజీ రాజోలు గ్రామ ఉపసర్పంచ్ ఎం గోపాల్, యూసఫ్ మియా, గోవింద్ , కేవీపీస్ మండల కార్యదర్శి విజయకుమార్, భవన నిర్మాణ కార్మికులు దావీద్, బంగారం పరామర్శించి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

ఇఫ్తార్ విందు



నవతెలంగాణ - గట్టు

రంజాన్ పండగ సందర్భంగా మండలంలోని మండలంలోని పెంచికలపాడు గ్రామంలో హైకోర్టు న్యాయవాది శ్రీ దర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ముస్లిం సోదరు లకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోని హలీం పాషా, రఫీ జిలాన్ సాబ్, జమీర్ ఆమద్ హుస్సేన్, జాఫర్ ఖాదర్ మహబూబ్, పెద్దమొత్తంలో ముస్లింలు పాల్గొన్నారు.

9 గుంటల పొలం కోసం వ్యక్తిపై కత్తితో దాడి



నవతెలంగాణ - క్రిష్ణా

9 గుంటల పొలం కోసం దాయాదుల మధ్య ఘర్షణ ఏర్పడి కత్తితో దాడీ చేసిన ఘటన నారాయణపేట జిల్లా కృష్ణ మండల పరిధిలోని గుడెబల్లూర్ గ్రామ శివారులో బుధవారం చోటుచేసుకుంది. కృష్ణ ఎస్ఐ ఎస్ఎం నవీద్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని గుడెబల్లూర్ గ్రామ శివారులో 119 సర్వే నెంబర్లులో వాకిటి అనురాధకు, బాగ్లి శంకర్‌కు ఇద్దరికీ మూడు ఎకరాల చొప్పున భూమి ఉందని వారిద్దరి మధ్య 9 గంటల పొలం వివాదంలో ఉండగా, అట్టి భూమిలో అనురాధ అత్త సమాధి ఉండగా దాన్ని అనురాధ తొలగించిందని శంకర్ గొడవకు దిగాడని మాటకు మాట పెరిగి ఒకేసారి శంకర్ మరియు తన భార్య అనురాధ కొడుకు వివేకానంద పై గొడవకు దిగి కత్తితో మెడపై దాడి చేశారని మెడపై బలమైన రక్త గాయం అయిందని ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కృష్ణ ఎస్సై ఈ సందర్భంగా తెలిపారు.

ఆర్టిఫిషియల్ శిక్షణను పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలంలోని కొల్లంపల్లి ప్రాథమిక పాఠశాల , జాజాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి బృందం ఏక్ స్టెప్ ఫౌండేషన్ సభ్యులు అవంతి, శరణ్, ఆకాష్ బృందం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యార్థుల గణితం, తెలుగు సామర్థ్యాలను గురువారం పరిశీలించారు. విద్యార్థుల కంప్యూటర్ లాగిన్ విధానం కంప్యూ టర్‌లో గణితా నికి సంబంధించిన సామర్థ్యాలను విద్యార్థులు చేసే విధానాన్ని విద్యార్థులకు తెలుగు పదాలు చదివించి వారి సామర్థ్యాన్ని పరిశీ లించారు. ఏఐ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల స్థాయిలో విద్యార్థుల కంప్యూటర్ వారి బంగారు భవిష్యత్ దారులు వేసినట్లని రాష్ట్రస్థాయి బృందం తెలిపారు. ఈ బృందంలో అకాడమిక్ మోని టరింగ్ ఆఫీసర్ విద్యాసాగర్, నారాయణపేట మండల విద్యాధికారి బాలాజీ, పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు బాల కృష్ణప్ప, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ ప్రధానోపాధ్యాయురాలు భారతి, హెచ్. భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యసాధనకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్



నవతెలంగాణ - నారాయణపేట

సెర్ప్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్య సాధనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ప్ కార్యక్రమాల పై సెర్ప్ సీఈఓ దివ్యతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ప్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకేపీ కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్నీ బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాల చే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ప్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూడీఐడీ. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగు లకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు ఎవరైన మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పింఛన్ మంజూరు చేయాలని కలెక్టర్లకు సూచించారు. డీఆర్డీఓ, ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించి ఇలాంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. 3 నెలలు ఫించన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదైన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్‌డేట్ చేయాలన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. జిల్లాలలో వివిధ సమయా లలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. వీ.సీలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగవార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను..
పెంచేవిధంగా కృషి చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

విద్యార్థులలో సృజనాత్మకతను పెంచే కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేయబడ్డ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల నైపుణ్యాల ప్రదర్శన వేదిక విద్యా కదంబం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠ శాలలో అమలు జరుగుతున్న మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధన కార్యక్రమాలకు అను గుణంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను సంద ర్శించి, విద్యార్థులు చేస్తున్న వివిధ కృత్యాల్లో పాల్గొంచుకొని, వారిని పలు రకాలుగా ప్రశ్నిస్తూ, విద్యార్థుల ద్వారా సమాధానాలు రాబట్టి, విద్యా ర్థులను అభినందించారు. జట్టు కృత్యాలలో విద్యార్థు లతో మమేకమై ఈ కృత్యాల ద్వారా ఆనందం పొందు తున్నారా ? అని అడగడంతో పాటు, మధ్య మధ్యలో పిల్లలను చదివే సామర్థ్యాన్ని పరీక్షించారు. ఆంగ్లం ను అనర్గళంగా చదివే విద్యార్థులను చూసి ఒకింత ఆశ్చర్యం వ్యక్తం చేశారు. చింతల్ దిన్నె పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన మౌఖిక గణితానికి ప్రత్యే కంగా అభినందించారు. ఏడాదిపాటు నిర్వ హించిన కార్యక్రమాలను ఈ విధంగా ఘనమైన ముగింపు కార్యక్రమం చేయడం బాగుందని, ఇదే స్ఫూర్తితో రానున్న విద్యాసంవత్సరం మరింత మెరుగ్గా పనిచే యాలన్నారు. విద్యాశాఖ పట్ల ప్రత్యేక దృష్టి ఉన్న కారణంగానే మన జిల్లాలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బోధన సాగుతుందని, ఇలాంటి మరెన్నో వినూత్న కార్యక్రమలు జిల్లా విద్యాశాఖ నుంచి చేయాలని, అందుకోసం తన వంతు సహకారం అందిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో ఆంగ్ల నైపుణ్యాలు పెంపొందించుటకు ప్రవేశపెట్టిన యంగ్ ఆరేటర్స్ కార్యక్రమం ఆరంభంలో కొంత ఒడిదొడుకు లు ఎదుర్కొన్నప్పటికీ, బాలల దినోత్సవం రోజు నిర్వహించిన కార్యక్రమం ద్వారా కొంత మెరుగు పడినట్లు, ఒక స్థాయి మేరకు ఫలితాలు సాధించిందని, ఉపాధ్యాయు లలో కొంత కొత్తదనం కనిపించిందని, ఇది ఒక నిరంతర ప్రక్రియ అని, ఈ కార్యక్రమం మరింత సమర్థవంతంగా నిర్వహిం చడానికి పూర్తి సహాయ సహకారాలు జిల్లా ద్వారా అందుతాయని, పిల్లల నైపుణ్యాలను పెంపొందిం చడంలో కీలక పాత్ర పోషిస్తున్న వివిధ పాఠశాల ఉపాధ్యాయులను, హెచ్‌ఎంలను సహకరిస్తున్న

అలోకిత్ ఫౌండేషన్ సభ్యులైన సాయి ప్రమోద్, యదునందన్ తదితరులను కలెక్టర్ అభినందించారు. అంతకుముందు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ తో కలిసి కలెక్టర్ వీక్షించారు. సీఎం, కలెక్టర్‌గా వ్యవహరిస్తూ ఇద్దరు విద్యార్థులు చేసిన ప్రదర్శన చాలా బాగుందని కలెక్టర్ ఆ ఇద్దరు చిన్నారులను ప్రత్యేకంగా అభినం దించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి గోవింద రాజులు, ఏఎంఓ విద్యాసాగర్ , ఎంఈఓలు,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ పరికరాలకు..
మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలి

- మండల వ్యవసాయాధికారి సుదర్శన్‌గౌడ్

నవతెలంగాణ - క్రిష్ణా

వ్యవసాయ పరికరాల కోసం మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలని గురువారం మండల వ్యవసాయ శాఖ అధికారి సుదర్శన్ గౌడ్ తెలిపారు. వ్యవసాయ రంగంలో మహిళలకు 50 శాతం సబ్సిడీపై వ్యవసాయసాగు యంత్రాలను అంది స్తున్నట్లు వ్యవసాయ యాంత్రీకరణ పథకం సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్ 2024-25 పథకం ద్వారా ఈనెలలోపు వివిధ వ్యవసాయ పనిముట్లకు మహిళా రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహిళా రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్సీ ఒక పాస్ ఫోటోతో పాటు దర ఖాస్తు నింపి వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు అందజే యాలని రైతులకు సూచించారు. మండ లంలో బ్యాటరీ/చేతి పంపులు, పవర్ ఆపరేటెడ్ స్ప్రేయర్స్, రోటవేటర్స్, బ్రష్ కటర్, కల్టివేటర్ పరికరాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. వ్యవసాయం చేస్తూ.. ఇప్పటివరకు యాంత్రీకరణలో లబ్ధి పొందని మహిళా రైతులకు మొ దటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

ఏప్రిల్ 26,27తేదీల్లో వ్య.కా.స రాష్ట్ర స్థాయి సమావేశాలు

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్. వెంకట్రాములు



నవ తెలంగాణ - మరికల్

ఏప్రిల్ 26, 27 తేదీలలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాలు రెండురోజుల పాటు మరికల్ మండల కేంద్రంలో జరగనున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు అన్నారు. గురువారం మరికల్‌లో జిల్లా కార్యదర్శి గోపాల్ అధ్యక్షతన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాల విజయవంతం కోసం ఆహ్వాన సంఘం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆర్. వెంకట్రాములు ముఖ్యవక్తగా హాజరై మాట్లాడారు. ఎన్నో ఎళ్లుగా ప్రభుత్వ భూములు సాగు చేస్తున్న రైతులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు బడ్జెట్ కేటాయింపులో తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించాల్సి ఉండగా కేవలం రూ. 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. ఉపాధి హామీ పథకానికి సంవత్సరంలో 200 పని దినాలు కల్పించి రోజు కూలి రూ.600కు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు సాగు భూమి ఇవ్వాలని, పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్రంలో వ్యవసాయ కార్మిక సంఘం సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నదన్నారు . అందులో భాగంగా సంఘం బలోపేతానికి గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోవడం కోసం ఏప్రిల్ 26, 27 తేదీలలో రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశాలను వ్యవసాయ కూలీలు, కార్మికులు ప్రజాస్వామిక వాదులు, ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల, ప్రజా ఉద్యమాలపై బీఆర్ఎస్ ప్రభుత్వం వలనే నేడు ప్రజా పాలన అంటున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నదని విమర్శించారు. ఉద్యమిస్తున్న ప్రజలపై నిర్బంధాన్ని ప్రయోగించడం సరికాదని వారి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్ , తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప మాట్లాడారు. ఈ సమావేశాలలో వివిధ సంఘాల నాయకులు పుంజనూర్ ఆంజనేయులు , గోవింద్ రాజు, జోషి నరహరి, పవన్ ,భీమ్ రాజు మల్లయ్య ,గోవర్ధన్ ,లక్ష్మమ్మ రాజమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాపైనే దాడులు

మహబూబ్‌నగర్ డెస్క్ : భారతదేశంలో ఏ మతంలో ఉన్న తక్కువజాతి వారిపైనే దాడులు, అత్యాచారాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని బహుజన సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు బోదిగేలి శ్రీనివాస్, బీ ఎస్ పీ మండల అధ్యక్షుడు కొక్కు గౌతం, అశోక్, వెంకటేష్, శంకర్, అజయ్ గురువారం ఓ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ప్రవీణ్ పగడాల హత్యను బహుజన సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండించారు. పోలీస్ శాఖ నిన్న రాత్రి నుంచి ప్రవీణ్ పగడాల మరణాన్ని ఆక్సిడెంట్ కోణంలో చిత్రీకరించడాన్ని ఖండిస్తూ హత్య కోణంలో విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ రెచ్చగొట్టే ప్రసంగాల వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రిజర్వేషన్లతో హోం మంత్రిగా బాధ్య తలో ఉండడం గుర్తు చేస్తూ ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని రాష్ట్ర డీజీపీ ప్రవీణ్ పగడాల మరణం పట్ల హత్య కోణంలో సమగ్ర విచారణ జరిపించి నిజాలు నిర్భయంగా ప్రజలకు వివరించి దుండగులకు ఉరిశిక్ష విధించాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగ బీఎస్పీ ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామని హెచ్చరించారు.

ఘనంగా ఏక్ భారత్ శ్రేష్ట భారత్..

ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్‌లో భాగంగా ఊట్కూర్ మండలంలోని నిల్‌గుర్తి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం హర్యానా వేషధారణ ధరించి విద్యార్థులు అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ కం బ్లే మాట్లాడుతూ భారతదేశాన్ని భిన్నత్వంలో ఏకత్వంగా సగర్వంగా ప్రపంచ దేశాల సరసన మన దేశ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా రూపొందించడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి, శ్రీనివాసరావు, హిదా యతుల్లా మహమ్మద్ తఖి,ధనుంజయ,ఆంజనేయులు,శ్రీనివాస్, రవికుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు..
కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం : గద్వాల సీఐ



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

నేరాల నిర్మూలన, శాంతిభద్రతల పరిరక్షణకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించినట్లు గద్వాల సీఐ టీ. శ్రీను పేర్కొన్నారు. ఎస్పీ టీ. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు.. గురువారం జిల్లా కేంద్రంలోని తెలుగు పేట, బీసీ కాలనీ , శివాలయం , రవీంద్ర స్కూల్ ఏరియాలో సాయంత్రం 5:30 గంటల నుంచి 07:30 గంటల వరకు గద్వాల్ సీఐ టీ. శ్రీను ఆధ్వర్యం లో ఎస్ఐ లు-06, అర్. ఎస్ఐలు -03, పోలీస్ సిబ్బంది మొత్తం 42 మంది సిబ్బందితో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. మూడు పార్టీలుగా విడిపోయి నాలుగు ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించి అనుమానాస్పద వ్యక్తుల వ్యక్తిగత వివరాలు సేకరించి, వారిని పేస్ రికగ్నిషన్ సిస్టం యాప్ ద్వారా, వారి వేలిముద్రలు తీసుకొని వారిపై గతంలో ఏదైనా నేరాలు ఉన్నాయా అనే విషయాన్ని చెక్ చేసి దాదాపు 200 ఇళ్లను సోదాలు చేశారు. సరైన పత్రాలు లేని 79 (ద్విచక్ర వాహనాలు -67, ఆటో లు-10, ఫోర్ వీలర్ -02) వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నేరాల నిర్మూలనకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి , ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుసుకునేందుకు చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నారా వంటి విషయాలు తెలుసుకెందుకు ఈ ప్రోగ్రామ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే యువత బెట్టింగ్ సైడ్ వెళ్లి ఆర్థికంగా నష్టపోయి తమ విలువైన మంచి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని అన్నారు. కష్టపడకుండా డబ్బులు రావనే విషయాన్నీ గ్రహించాలని అన్నారు. వాహనదారులు తప్పకుండాడ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, పొల్యూషన్, ఇన్స్యూరెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారికి కొత్త చట్టా లలో జరిమానాలు, శిక్షలు పెంచడం జరిగిందన్న విషయన్ని ప్రజలు గ్రహిం చాలన్నారు. మహిళల భద్రతే పోలీస్ ప్రధాన లక్ష్యం అని, మహిళ పట్ల, చిన్న పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారిని మానసిక, శారీరకంగా హింసి ంచిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు, మహిళలు ఆపద సమయంలో, ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన, యువకులు గుంపులు గా ఏర్పడి బహిరంగ మద్యం సేవించిన, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తిం చిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. వ్యాపార సముదాయాల దగ్గర, కాలనీలలో మరింత స్వీయ రక్షణకు సీసీ. కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కాలనీలో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీస్ లేదా డయల్ 100 కు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. సైబర్ నేరాల పాట్ల జాగ్రత్తగా ఉండాలనీ, మొబైల్ ఫోన్స్ లను జాగ్రత్తగా వినియోగించాలని, ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 కు కాల్ చేయలని లేదా లోకల్ పోలీస్‌లను సంప్రదించాలని అన్నారు. అనంతరం ఫోక్సో కేసుల నమోదు, శిక్షలు , బాల్య వివా హాలు, బాల్య కార్మిక వ్యవస్థ పర్యావ్యాసనలు, ట్రాఫిక్ రూల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ సర్కిల్ ఎస్సై లు , అర్ . ఎస్సై లు, పోలీస్ సిబ్బంది, కాలని ప్రజలు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్లను లబ్ధిదారులకు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

డబుల్ బెడ్రూం ఇండ్లను లబ్ధిదారులకు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో లబ్ధిదారులతో కలసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పడకల గదుల ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా వారి సహనాన్ని పరీక్షించొద్దని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రుం ఇండ్లలో కొన్ని గృహాలకు విద్యుత్, వాటర్, కొళాయి కనేక్షన్ ఇవ్వలేదని, డ్రైనేజీలు అంతర్గత సీసీరోడ్ల నిర్మాణం అదనపు వాటర్‌ట్యాంకు వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా లబ్ధిదారులకు అదిగో ఇదిగో అంటూ మోసం చేస్తున్నారని విమర్శించారు. లబ్ధిదారులకు ఇండ్లను అందజేయడంలో ఆలస్యం జరిగే కొద్దీ ఇళ్లకు ఉన్న కిటికీలు తలుపులు ధ్వంసమయ్యాయని అన్నారు. జిల్లా అధికార యంత్రాంగం సందర్శనలు పరిశీలనలతో కాలయాపన చేస్తున్నారని, మరమ్మ తులు చేసి లబ్ధిదారులకు ఇండ్లను ఎప్పుడు పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. సమగ్ర విచారణ జరిపి డిప్ పద్ధతిలో వార్డులు రిజర్వేషన్‌ల ప్రాతిపాదిక లబ్ధిదారులను ఎంపిక చేసి రెండు సంవత్సరాలు పూర్తి కావోస్తున్న ఇప్పటికీ ఇండ్లను లబ్ధిదారులకు అందజేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు ఇండ్లను ఇవ్వకపోగా గతంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందారనే పేరుతో 99 మందిని లబ్ధిదారుల జాబితాలో నుంచి తొలగించారన్నారు. లబ్ధిదారులకు ఇండ్లను పంపిణీ చేయకుండా ఉద్దేశ పూర్వకంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం ఆలస్యం చేస్తున్నారని విమర్శించారు. స్థానిక ప్రజాప్రతినిధులు అధికార యంత్రాంగం మీద నమ్మకంతో పేదలు ఇంకా ప్రజా ప్రతినిధుల ఇళ్ల చుట్టూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల సహనాన్ని ఓపికను పరీక్షించకుండా వెంటనే ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లక్కీ డిప్ పద్ధతిలో ఎంపిక చేసిన ప్రతి లబ్ధిదారునికి డబల్ బెడ్ రూమ్ ఇచ్చేంత వరకు వారికి అండగా ఉంటామని అన్నారు.లబ్ధిదారులకు వెంటనే ఇళ్లను పంపిణీ చేయక పోతే పేదలతో కలిసి పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ, లబ్ధిదారులు లక్ష్మి, శమిన్, పావని, రాజేష్,అంజి, రఘు,నిజాం,నాగరాజు,సురేష్,నరేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బందికి..

ఆధునాతన ట్రాఫిక్ పరికరాలు

- ఎస్పీ టీ. శ్రీనివాసరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో బాగంగా అమలు పరిచే ట్రాఫిక్ నియమాలను మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు అధునాతన పరికరాలను పోలీస్ సిబ్బందికి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందనీ ఎస్పీ టీ. శ్రీనివాసరావు తెలిపారు. అందుకు సంబం ధించిన ఫ్లెక్సబుల్ ఐరన్ బారికేడ్స్-10, రిఫ్లెక్ట్ జాకెట్స్ -10, బ్రీత్ అనలైసర్స్ - 09, బొల్లార్డ్స్-50, బాటమ్స్ -20 , రేడియం టేప్ రోలర్స్ -25 పరికరాలను ఎస్పీ గురువారం తన ఛాంబర్ లో ట్రాఫిక్ ఎస్ఐ బాల చందర్‌కు అంద జేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ట్రాఫిక్ నియ మాలను మరింత పకడ్బందీగా అమలు పరచడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు అధునాతన ట్రాఫిక్ పరికరాలను ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి అందుబాటులోకి తేవడం జరిగిందనీ అన్నారు. గతంలో ఉన్నా బ్రీత్ ఆనలైసర్ స్థానంలో మార్పులు జరిగి నాబ్ లేకుండానే కేవలం బ్లో చేయడం ద్వారానే అది సెన్సార్ తో పని చేయడం ద్వారా మద్యం సేవించిండా లేదా అనేది ఈ నూతన పరికరం ద్వారా కన్ఫర్మ్ చేసుకోవచ్చని అన్నారు.కాలానుగుణంగా పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి , ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరడానికి , ట్రాఫిక్/పోలీస్ సిబ్బంది ఎఫెక్టివ్‌గా విధులు నిర్వహించడానికి ఈ ట్రాఫిక్ పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏఓ సతీష్ కుమార్, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ ఆఫీసర్‌కు వినతి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పారిశుద్ధ్య పనులు మధ్యాహ్నం వరకు చేసేలా అనుమతి ఇవ్వాలని కోరుతూ పారిశుద్ధ్య కార్మికులు స్పెషల్ ఆఫీసర్ ఖాజావలికి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు మాట్లాడుతూ రాజోలి మండల కేంద్రంలోని రాజోలి గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న సమయంలో ఎండ తీవ్రతకు మురికి కాలువలు తీయాలంటే చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, ఎండాకాలంలో మురికి కాలువలు దుర్గంధపు భరించలేని వాసన వస్తున్నాయని, మురికి కాలంలో డ్రైనేజీలలో రోడ్లమీద కుప్పలలో పిల్లులు కుక్కలు చనిపోయి ఉంటాయని, అవన్నీ మేమే తొలగించాలని అలాంటి పనులు చేయడంతో చాలా భరించలేని చెడు వాసన వస్తుందని , దీంతో చాలామంది అనారోగ్యాలకు గురై ఆసుపత్రుల పాలైనట్లు తెలిపారు. ఎండలు తగ్గేవరకు తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం వరకు విధులు నిర్వర్తిస్తామని అధికారులు తమ బాధలు , తమ ఆరోగ్యం దృష్టిలో ఉంచు కొని తమకు అనుమతి ఇవ్వాలని పారిశుద్ధ కార్మికుల యూనియన్ సంఘం కోరారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ ఖాజావలికి పంచాయతీ కార్యదర్శి కృష్ణకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఆర్ విజయకుమార్, లక్ష్మన్న, సౌలు, రాజు, మహేష్, రవి, దస్తగిరి, లక్ష్మీదేవి, భీమేశ్వరి పాల్గొన్నారు.

ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్‌కు..

యువత దూరంగా ఉండాలి

- గట్టు ఎస్ఐ కేటీ మల్లేష్



నవతెలంగాణ - గట్టు

ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్‌కు యువత, విద్యార్థులు తదితరులు దూరంగా ఉండాలని గట్టు ఎస్ఐ కేటీ మల్లేష్ సూచించారు. గురువారం మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుంచి ఐపీఎల్ క్రికెట్ ప్రారంభమైనదని, దాదాపు రెండు నెలలకు పైగా ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంటు జరుగుతుందని, మండలంలోని యువకులు, విద్యార్థులు ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్‌కు దూరంగా ఉండాలన్నారు. ఈ బెట్టింగ్‌తో డబ్బులు పోగొట్టుకొని ఇతరుల దగ్గర డబ్బులు అధిక వడ్డీకి తెచ్చుకొని ప్రాణాల మీదకు తెచ్చుకోకూడదని సూచించారు. మీ తల్లిదండ్రులు, భార్య పిల్లలకు అప్పులు చేసి ప్రాణాలకు ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, ఎవరు కూడా బెట్టింగ్‌కు పాల్పడ కూడదని అన్నారు. ఎవరైనా బెట్టింగ్‌కు పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఐపీఎల్ బెట్టింగ్ ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని అన్నారు.

ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకోండి

- కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎల్ఆర్ఎస్ స్కీం కింద ప్లాట్ల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకునే దరఖాస్తుదారులకు ప్రభుత్వం కల్పించిన 25 శాతం రిబేట్ ఈ నెల 31 వరకు అవకాశం కల్పించిందని, ఇట్టి అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కలెక్టర్ బీ. ఎం. సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్ఆర్ఎస్ ప్లాట్ల క్రమ బద్ధీకరణకు మరో మూడు రోజుల గడువు మాత్రమె ఉన్నందున జిల్లాలోని అన్ని మున్సిపల్, గ్రామపంచాయతీలలో ఫీజును చెల్లించి తమ ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గడువు ముగిసిన తర్వాత 25 శాతం రిబేటు వర్తించదని తెలిపారు. ఈ అవకాశం కొద్ది రోజులే ఉన్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోనాలని కోరారు. చెల్లింపులు చేసిన వారికి రెండు లేదా మూడు రోజులలో అనుమతులు మంజూరు చేయబడతాయని తెలిపారు.

సెర్ఫ్ లక్ష్య సాధనకు చర్యలు చేపట్టాలి

- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

సెర్ప్ సంస్థ నిర్దేశించిన లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ప్ కార్యక్రమాలపై సెర్ప్ సీఈఓ డీ. దివ్యతో కలిసి జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ బీ.ఎం. సంతోష్, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ నర్సింగరావు తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్‌లో సెర్ప్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకేపీ కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపీలకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్‌లకు సూచించారు. ఐకేపీ కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌర సరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ప్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డీ.ఐ.డీ. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్‌లకు సూచించారు. కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పింఛన్ మంజూరు చేయాలని సూచించారు. డీఆర్డీఓ, ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించి ఇలాంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. 3 నెలలు ఫించన్ తీసుకోని లబ్ధిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పింఛన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్‌డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవస రమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతమయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు. స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హొటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.



ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్‌లలో ప్రజలకు అవసరమైన సామాగ్రీ అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంత మంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ బీమా అమలవుతుందని పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, అడిషనల్ పీ.డీ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇచ్చిన భూములను వారికే ఇవ్వాలి

- భూ పోరాటం నిర్వహించిన పేదలపై ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండించండి
- సీపీఐ(ఎం) గద్వాల జిల్లా కమిటీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రామోజీ ఫిలింసిటీలో పేదలకు కేటాయించిన భూములను పేదలకు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకట స్వామితో పాటు జిల్లా కమిటీ సభ్యులు వీ.వీ నరసి ంహ, ఉప్పేరు నరసింహ మాట్లాడుతూ ఇబ్రహీం పట్నం మండలంలోని నాగన్‌పల్లి గ్రామంలో సర్వే నెంబర్ 189, 203లో ప్రభుత్వ భూముల్లో 577 మందికి ఇండ్లపట్టాలను పేదలకు మంజూరు చేసిందని, ఈ భూములను రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం కబ్జా చేసినట్లు తెలిపారు. పేదలకు మరొకచోట భూములు కేటాయిస్తానని నమ్మించి మోసం చేసిందన్నారు. అనేక సంవత్సరాలు వేచి చూసిన పేదలు తమకు కేటాయించిన భూముల మీదకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడాన్ని సీపీఐ(ఎం) జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. పేదలను అడ్డుకోవడమే కాకుండా లాఠీఛార్జ్ చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిందన్నారు. పేదలకు న్యాయం చేయాలని పోరాటం చేస్తున్న సీపీఐ(ఎం) నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. పేదల భూ ములను కబ్జా చేసిన వారిని వదిలేసి పేదలకు కేటాయించిన భూమిని పేదలకే ఇవ్వాలని పోరాటం చేస్తున్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీని, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య తదితర నాయకులను గాయపరిచి అరెస్టు చేయడం సిగ్గుచేటని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం, రా మోజీ ఫిలిం సిటీ యాజమాన్యం చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తమ భూములు తమకు దక్కుతాయని అనేక ఆశల తో ఉన్న పేదలకు ప్రభుత్వం వెంటనే పొజిషన్ చూపించాలని కోరారు. రామోజీ ఫిలింసిటీ యాజ మాన్యం పేదలకు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేసి పేదలకున్న భయాందోళనలను తొలగించాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన సీపీఐ(ఎం) నాయ కత్వాన్ని ,పేదలను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో నాయకులు ఆంజనేయులు, రాజేష్, నిజాం తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు శిక్షణ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా నిరుద్యోగ క్రిస్టియన్ యువతకు వివిధ కోర్సులలో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి యం.పి. రమేష్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రైనింగ్ ఎంప్లాయిమెంట్, ప్లేస్మెంట్ ప్రోగ్రాం పథకంలో భాగ ంగా పదవ తరగతి, ఆపై తరగతులు చదివిన క్రిస్టియన్ నిరుద్యోగ యువత NSDC,TASK,EGMM, MEPMA,NI-MSME ద్వారా శిక్షణ పొందిన వారు ఈ నెల 31 సాయంత్రం 5:00గంటల లోపు మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ కార్యాల యంలో సమర్పిం చాలని కోరారు. మిగితా వివరాలకు సెల్. 7013032567 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

దరఖాస్తు గడువు పొడిగింపు

నవతెలంగాణ - జోగులంబ గద్వాల

గద్వాల జిల్లా యందు 2024- 25 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ /ఎస్టీ/ బీసీ /మైనారిటీ విద్యార్థుల నుంచి పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు దరఖాస్తుకు మార్చి 31 నుంచి మే 31 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి బీ. సరోజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్ట్ మెట్రిక్ చదువుతున్న ప్రస్తుత, రెన్యూవల్ విద్యార్థులు తమ వివరాలను http://www.epass.cgg.gov.in వెబ్సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఈ విషయాన్ని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, ప్రైవేట్ కళాశాల యాజమాన్య ప్రతినిధులు తమ విద్యార్థుల వివరాలను నమోదు చేయించాలని పేర్కొన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్షలో విద్యార్థినుల ప్రతిభ





జోగులాంబ గద్వాల :

గద్వాల మండలంలో పని చేస్తున్న ఉపాధ్యాయ దంప తులు శిల్ప, శ్రీనివాస్ రెడ్డిల కుమార్తె సాత్విక, ఇటిక్యాల మండలలో పనిచేస్తున్న జయలక్ష్మి , పాండరినాథ రెడ్డి కుమార్తె అవంతిక రెడ్డిలు ఇటీవల వెలువడిన నవోదయ విద్యాలయం ప్రవేశపరీక్షలో మార్కులు పొంది సీటు సాధించారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా జరిగిన ఈ పరీక్షలో సీటు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

చిన్నోనిపల్లిలో జోరుగా ఫిల్టర్ ఇసుక దందా



నవతెలంగాణ - గట్టు

మండలం చిన్నోనీపల్లి ముంపు గ్రామనికి కూతవేటు దూరంలో ఫిల్టర్ ఇసుక తయారీ ఇసుక అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నది. మండలంలోని చిన్నోనీపల్లి గ్రామంలో ప్రభుత్వ భూముల్లో అక్రమార్కులు మట్టిని తవ్వి ఫిల్టర్ చేసి తరలిస్తున్నారు . అయితే ముంపు గ్రామం భూములే వారికి బంగారు బాతుగా మారాయి. ప్రభుత్వ ఆదాయానికి తూట్లు పొడిచి అడ్డదారుల్లో ఆ భూములను తవ్వుతూ మట్టిని ట్రాక్టర్‌లలో నింపి తీసుకుపోయి దానిని నీటితో ఫిల్టర్ చేసి చుట్టుపక్కల గ్రామాలకు తరలించి అమాయక ప్రజలకు విక్రయిస్తూ నట్టేట ముంచుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న గట్టు ఎస్ఐ కేటీ మల్లేష్ , తహసీల్దార్ ఎండీ సలీముద్దీన్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. చిన్నంపల్లి గ్రామానికి చెందిన రమేష్ చేసిన ఇసుక డంపింగ్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. మండలంలో ఎక్కడైనా ఫిల్టర్ ఇసుక తయారు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొని సీజ్‌చేసి జరిమానా విధిస్తామని చిన్నోనిపల్లి గ్రామంలో ఫిల్టర్ ఇసుక తయారు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చి డంపులను సీజ్ చేసినట్లు తెలిపారు.

నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో



నవతెలంగాణ - గట్టు

మండలంలోని అరగిద్దలో గ్రామంలోని నర్సరీలను ఎంపీడీవో చెన్నయ్య గురువారం పరిశీలించారు. నర్సరీలో ప్రతి ఒక్కరూ కూడా సేడ్ నెట్ ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. వచ్చే వర్షాకాలం నాటికి మొక్కలను పెంచాలని సూచించారు.

భూమి అక్రమంగా రిజిస్ట్రేషన్

- ఇద్దరు వ్యక్తులకు 14 రోజుల రిమాండ్

నవతెలంగాణ - గట్టు

భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న ఇద్దరు వ్యక్తులకు 14 రోజుల రిమాండ్ విధించిన సంఘటన గట్టు మండలం తుమ్మలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గట్టు ఎస్ఐ కేటీ మల్లేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గట్టు మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన బోయ బొంతల పెద్ద హన్మంతు కు మీట్టదొడ్డి గ్రామ శివారు లో 4.-12 ఎకరాల భూమి ఉంది. 1992 లో బోయ బొంతల పెద్ద హన్మంతు మృతి చెందిన తరువాత ఇట్టి భూమిని అతని తమ్ముళ్ల బొంతల చిన్న హన్మంతు(గజ్జన్న), బొంతల దుబ్బ రాముడు, బొంతల గోకరిలు సమానంగా ఆనుభవిస్తున్నారు. బోయబొంతల గోకరి కొడుకు బొంతల రామ లింగయ్య తనపెద్ద నాన్న పొలాన్ని అక్రమంగా దక్కించుకోవాలని పన్నాగం పన్ని 2018లో తెలంగాణ ప్రభుత్వం ధరణి పోర్టల్ తెచ్చినప్పుడు ముందుగా ఆ పొలాన్ని రాయచూర్‌కు చెందిన నర్సయ్య కుమారుడు పెద్ద హనుమంతు ఆధార్‌కార్డు తీసుకుని అందులోని పేర్లు మార్చి బోయ బొంతల పెద్ద హన్మంతు భూమిని రాయచూర్ పెద్దహన్మంతు పేరున మార్చి తరువాత 2021లో తుమ్మలపల్లి గ్రామానికి చెందిన బైని ఆంజ నేయులు, మిట్టదొడ్డి గ్రామానికి చెందిన నరసింహులు సహాయంతో 4.12 ఎకరాల భూమిని రాయచూర్ పెద్ద హన్మంతు పేరు నుంచి తన పేరు మీదకు మార్చుకున్నాడు. ఈ విధంగా మోసపూరితంగా తప్పుడు పత్రాల ద్వారా భూమిని మార్చుకున్నడని బొంతల చిన్న హన్మంతు (గజ్జన్న) దరఖాస్తు చేయగా, కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న విషయం రుజువు కావడంతో గురువారం బొంతల రామలింగయ్య అతనికి సహకరించిన బైనీ ఆంజనేయులు ను గురువారం అరెస్ట్ చేసి జుడీష్యల్ రిమాండ్ నిమిత్తం గద్వాల్ కోర్టులో హాజరు పరచగా గద్వాల్ మెజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించింది. మిట్టదొడ్డి గ్రామానికి చెందిన నరసింహులు పరారీలో ఉన్నారని ఎస్ఐ తెలిపారు.